నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
5 మార్చి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా

దోష రహితంగా
## ఆధార్ సేవలు



స్పష్టమైన సమాచారంతో ఆధార్ కార్డులు

జీ.ఎస్.డబ్ల్యు.ఎస్. అధికారి కొడాలి అనురాధ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 3, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు వివిధ రకాల సేవలను సరళతరంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాలనా సంస్కరణలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఆధార్ మంజూరుకు స్పష్టమైన దోష రహిత సమాచారం పొందుపరచడంలో ప్రతి ఉద్యోగి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని గ్రామ, వార్డు సచివాలయ విభాగ కార్యదర్శి కొడాలి అనురాధ అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలలో అందిస్తున్న ఆధార్ సేవలు మరింత నాణ్యతగా అందించేందుకు జిల్లాలోని డిజిటల్ అసిస్టెంట్లు, ఎడ్యుకేషనల్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలకు మిగతా 2లో...

# వాస్తవాలు చెప్పరెందుకు..?



- క్షేత్ర స్థాయిలో భరోసా ఇవ్వరు
- రైతులు ఒత్తిడిలో ఉన్నారు
- దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో ప్రమాద బాధితులకు పరిహారం ఏది
- 300 మంది రైతులు రూ.100 కోట్ల విలువైన పంట నష్టపోయారు
- గుంటూరు జిల్లా కలెక్టర్‌కి జనసేన పార్టీ వినతి పత్రం అందజేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'పంట నష్టపోయిన రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం వాస్తవాలు చెప్పదు. పాలకుల నుంచి క్షేత్ర స్థాయి యంత్రాంగం వరకూ రైతులకు భరోసా ఇవ్వడంలేద'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీ ప్రమాదం జరిగి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని స్పష్టం చేశారు. యంత్రాంగం, రాజకీయ నాయకుల తీరు పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.. రైతుల పోరాటాన్ని పాలకులు పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్నిప్రమాదంలో పసుపు పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు ప్రమాదం, తదనంతర పరిణామాలపై తమకు ఉన్న అనుమానాలు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో

జాతీయ మానవ హక్కుల కమిషన్
## 6న పర్యటన
2లో



## 620 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం



కృష్ణపట్నం పోర్టుకు తరలిపోతున్న బియ్యం

మంగళగిరి వద్ద లారీనీ పట్టుకున్న అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సోమవారం ఉదయం విజయవాడ వైపు నుండి నెల్లూరు కృష్ణపట్నం పోర్టుకు నేషనల్ హైవే 2



మధ్యతరగతి వినియోగదారుల కోసం..
## పీఎం సౌర విద్యుత్

సౌర విద్యుత్ పథకంపై రూపొందించిన గోడపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** దిగువ, మధ్యతరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం సౌర విద్యుత్ పథకం ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో ఏపీసిపిడిసి ఎల్ సౌర విద్యుత్ పథకంపై రూపొందించిన గోడపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దిగువ, మధ్య తరగతి నివాస వినియోగదారులు వారి గృహాలకు మిగతా 2లో...

పోలింగ్ కేంద్రాల
## మార్పు

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, శిథిలమైన, కనీస వసతులు లేని భవనాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనలు 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### దోష రహితంగా ఆధార్ సేవలు

నగరంలోని ఐవీ ప్యాలెస్‌లో సోమవారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. ఆధార్ అనేది ప్రతి పౌరుడికి ఎంతో కీలకమైన గుర్తింపుగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో వ్యక్తుల పేర్లు, చిరునామా, ఫోన్ నెంబరు, చిరునామా మార్పు, నవజాత శిశువులకు ఆధార్ కార్డు ఇచ్చే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు విషయంలో తప్పిదాలు జరగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. కొన్ని సందర్భాలలో అతి చిన్న పొరపాట్లు కూడా పౌరులకు తీవ్రమైన ఇబ్బందులను కలగజేస్తాయనే అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. సాంకేతిక ఇబ్బందులు తలెత్తిన సమయాలలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, చిన్న చిన్న మరమ్మతులు కూడా ఉద్యోగులు తెలుసుకోవాలన్నారు. శిక్షణ అధికారి గిరిధర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు ప్రారంభమైన తొలినాళ్లలో కంటే ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎంతో క్లిష్టతరమైన ఒకప్పటి సాఫ్ట్వేర్ కంటే ప్రస్తుతం చాలా తేలికగా ఆపరేట్ చేయగలిగేలా ఉందన్నారు. ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు, కొత్త కార్డు డౌన్లోడ్ చేసుకునే విధానం, పౌరుల వ్యక్తిగత సమాచార భద్రత వంటి విషయాలలో ఉద్యోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తల అంశంలో పాటించాల్సిన సురక్షిత విధానాలను ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలన్నారు. ఒకసారి ఆధార్ కార్డు పొందిన వ్యక్తి తిరిగి అతని కార్డులో ఏదైనా మార్పు చేసుకోవాలనుకుంటే సంబంధిత ఉద్యోగి అనుసరించాల్సిన విధి విధానాలలో నిర్లక్ష్యం లేకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. సచివాలయాలలో సేవలు పొందేందుకు వచ్చే పౌరులకు అందించే సేవలు పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం ద్వారా ఉద్యోగులు అందించే సేవలు మరింత వేగంగా అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా శిబిరంలో ఉద్యోగులు నేర్చుకున్న ప్రతి అంశాన్ని పౌరులకు సేవలందించే సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కచ్చి తంగా పాటించాలని పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో ఆంగ్లం, తెలుగు భాషల్లో టైపింగ్ చేసే క్రమంలో తప్పులు దొర్లినప్పుడు అవసరమైన మెళకు వలను తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. ఆధార్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోడాలి అనురాధ కోరారు. ఈ శిక్షణా శిబిరంలో జిల్లా నుంచి 121మంది గాను 113 మంది ఉద్యోగులు హాజరయ్యారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్. ఆధార్ స్టేట్‌కోఆర్డినేటర్ సుందరం, ఏపీఆన్‌లైన్ జిల్లాకోఆర్డినేటర్ సురేష్‌కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

### పీఎం సౌర విద్యుత్

తగిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కెపాసిటీ ప్రకారం సబ్సిడీ అందజేస్తుందన్నారు. సరాసరి నెలవారి విద్యుత్ వినియోగం 150 యూనిట్లు వరకు ఉంటే రెండు కిలోవాట్ల వరకు సోలార్ ప్లాంట్ కోసం 30 వేల నుంచి 60 వేల రూపాయల వరకు సబ్సిడీ ఉంటుందన్నారు. అలాగే 150 నుంచి 300 లోపు విద్యుత్ వినియోగం యూనిట్లు ఉంటే 2 నుంచి 3 కిలోవాట్ల వరకు 60 వేల నుంచి 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఉంటుందన్నారు. అదేవిధంగా 300 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం ఉంటే 3 కిలో వాట్ల లోపు వరకు 78 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్‌ఓ కె చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వాస్తవాలు చెప్పరెందుకు..?

(మొదటిపేజీ తరువాయి)

"రైతులు గిట్టుబాటు ధర లేకపోవడంతో నాలుగేళ్లుగా సుమారు 90 వేల క్వింటాళ్ల పసుపు దుగ్గిరాల శీతల గిడ్డంగిలో దాచి ఉంచారు. రెండు నెలల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో రైతులు పంట మొత్తం నష్టపోయారు. ఆ రోజు నుంచి రైతులు తమకు న్యాయం చేయాలని కలెక్టర్, సబ్ కలెక్టర్ ను కలిసి వేడుకుంటూనే ఉన్నారు. బీమా కంపెనీల నుంచి తగిన న్యాయం జరిగే విధంగా చూడాలని పోరాటం చేస్తూనే ఉన్నారు. తెనాలి, మంగళగిరి, వేమూరు, రేపల్లె నియోజకవర్గాలకు చెందిన 300 మంది రైతులు ఈ అగ్నిప్రమాదం కారణంగా నష్టపోయారు. గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు రైతుల పరిస్థితి చూస్తే మనసు చలించిపోతోంది. రైతులు మానసికంగా ఒత్తిడి తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఓ నివేదికతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కి రైతులతో కలిసి ఇచ్చాము. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. రేపటిలోగా నివేదిక తెప్పించుకుని రెండు రోజుల్లో ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. కలెక్టర్ నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం నుంచి కూడా తక్షణ స్పందన కోరుతున్నాం.

రూ.100 కోట్ల పంట గిడ్డంగిలో ఉంటే రూ. 40 కోట్లకే బీమా చేశారన్న భయాలు ఉన్నాయి. దగ్ధమైన సరుకు ప్రస్తుత మార్కెట్ ధర రూ.100 కోట్లు దాటిపోయింది. ప్రభుత్వం కనీసం సరుకు ఉన్న రోజు వరకు విలువ కట్టి రైతులను ఆదుకోవాలి. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.. ముఖ్యమంత్రి కార్యాలయం తక్షణం స్పందించాలి. రైతులు ఆందోళనలో ఉన్నారు. సోషల్ ఆడిట్ చేశామంటున్నారు. చేస్తే రైతుల వివరాలు బయటపెట్టాలి. కొంత మంది రైతులు అయితే వే బిల్లులు మాత్రమే ఇచ్చారు. అధికార యంత్రాంగం, రాజకీయ నాయకత్వం నుంచి సరిగా స్పందన లేకపోవడం వల్లే కలెక్టర్ కార్యాలయానికి రావాల్సి వచ్చింది. చంద్రబాబు నాయుడు కూడా దుగ్గిరాల అగ్నిప్రమాద ఘటన గురించి ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. తగిన స్పందన రాలేదు" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, రాష్ట్ర కార్యదర్శి. వడ్రాణమ్ మార్కండేయ బాబు, చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

#### జయహో బీసీ సభకు పవన్ కళ్యాణ్

మంగళగిరి నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా మంగళవారం జరగనున్న జయహో బీసీ బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొంటారని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ సభను విజయవంతం చేయాలని గుంటూరు జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కోరారు. ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చే బీసీ డిక్లరేషన్ కి సంబంధించిన అంశాలపై టీడీపీతోపాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్టు తెలిపారు.

#### మేనిఫెస్టోలోకి పవన్ కళ్యాణ్ మనోహర్ సూచనలు: బోనబోయిన శ్రీనివాస్ యాదవ్

పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్, మేనిఫెస్టోలో చేర్చే అంశాలకు సంబంధించి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మనోహర్ సూచనలు టీడీపీ నాయకులకు అందచేశామని. 50 సంవత్సరాలు దాటిన చేతి వృత్తుల వారికి ఫించన్, కులాల వారీ కార్పొరేషన్ల ద్వారా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు న్యాయంచేసే అంశాలపై చర్చించామని తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల మార్పు

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధం చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలసి సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగుదేశం పార్టీ తరుపున తెనాలి శ్రావణ్ కుమార్ ( జిల్లా అధ్యక్షులు), వైయస్సార్ సిపి తరపున అత్తోట జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాల మార్పులు, ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలను రాజకీయపార్టీల ప్రతినిధులకు తెలియచేసి వారి సూచనలు తీసుకుని తుది ప్రతిపాదనలను రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని ఎన్నికల సంఘం అదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఈఆర్వోలు రాజకీయపార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పోలింగ్ కేంద్రాల మార్పులు, ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్ల ప్రతిపాదనలను అందించటం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రంలో 1450 ఓటర్లు కంటే ఎక్కువగా ఉంటే ఆగ్జలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు, శిధిలావస్థలో, కనీస వసతులు లేని భవనాల్లోని పోలింగ్ కేంద్రాలను సమీపంలోని భవనాల్లో మార్పుతూ ప్రతిపాదనలు సిద్ధం చేయటం జరిగిందన్నారు. తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురం మండలంలోని బేతపూడి లో పోలింగ్ కేంద్రం ఏర్పాటుపై ఈఆర్వో ద్వారా ప్రతిపాదనలు తీసుకొని ఎన్నికల సంఘానికి పంపటం జరుగుతుందన్నారు.

పోలింగ్ కేంద్రాలపై రాజకీయపార్టీలు అం దించిన సూచనలను మరోసారి పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈఆర్వోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లోని నియోజకవర్గాల వారీగా ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల మార్పులు, ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ సెంటర్లు, పోలింగ్ తరువాత ఈవీఎంలు భద్రపరుచు స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ప్రతిపాదనలను సంబంధిత ఈఆర్వోలు, రిటర్నింగ్ అధికారులు సమావేశంలో రాజకీయపార్టీల ప్రతినిధు లకు తెలియజేశారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, ఆర్‌డిఓ శ్రీకర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , తహశీల్దార్లు పాల్గొన్నారు.

# 620 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా లారీ ఏపీ16టీజే 5236లో రేషను బియ్యంను అక్రమంగా తరలిపోతున్నాయి. ఈ మేరకు రాబడిన విశ్వసనీయమైన సమాచారము తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు దాడులు జరిగాయి. గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్.పి.కె.ఈశ్వరరావు పర్యవేక్షణ లో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, స్థానిక మంగళగిరి సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ) తో కలసి గుంటూరు జిల్లా మంగళగిరి నేషనల్ హైవే వద్ద నిఘా వేసి ఉండగా ఉదయం 7 గంటల సమయములో లారీ ఏపీ16 టీజే 5236 (14 టైర్ల వాహనము) లోడు తో వెళ్ళుచుండగా, సదరు వాహనమును ఆపి తనిఖీ చెయ్యగా సదరు వాహనములో పిడిఎస్ బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించారు.. డ్రైవర్ ను విచారించగా, తాను తన లారీ యజమాని బత్తుల బాలయ్య చెప్పిన విధంగా ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట ఊరు చివర సదరు బస్తాలు లోడ్ చేసుకొని తీసుకు వెళ్తున్నట్లు చెప్పాడు.. విస్సన్నపేట ఏరియా లో దీపు అను వ్యక్తి చుట్టు పక్కల చౌక ధరల దూకాణదారుల నుండి, కార్డుదారుల ద్వారా ఎండిఎం ఆపరేటర్ల ద్వారా రేషన్ బియ్యం బస్తాలు సేకరించి తదుపరి లారీలలో లోడ్ చేసి నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టుకు తీసుకు వెళ్ళమని చెప్పినట్లు తెలిపారు. లోడ్‌కు సంబందించిన బిల్లులను గుంటూరు చేరిన తర్వాత ఇస్తానని చెప్పినాడు. లారీలో తనిఖీ చేయగా 324 బస్తాల రేషన్ బియ్యం ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్" ముద్రలు కలిగి వున్నవి. 296 తెల్ల ప్లాస్టిక్ బస్తాల లో కూడా పిడిఎస్ బియ్యం వున్నవి. మొత్తం 620 బస్తాలలో 50 కిలోల చొప్పున 310 క్వింటాళ్ళ రేషన్ బియ్యం వున్నవి. అంతట అధికారులు 620 బస్తాలలో 50 కిలోల చొప్పున 310 క్వింటాళ్ళ రేషన్ బియ్యం విలువ రూ. 11,78,000/- లు కలవి లారీ తో సహా స్వాధీన పరచుకున్నారు. "6 ఏ" కేసు తో పాటు లారీ యజమాని, డ్రైవర్ , రేషన్ బియ్యం వ్యాపారము చేస్తున్న దీపు అను వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయవలసినదిగా మంగళగిరి సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ని విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఇనస్పెక్టర్ ఏ.శ్రీహరి రావు, మంగళగిరి సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది పి.పోలిరాజు, షేక్ కరీముల్లా , మొదలగు వారు పాల్గొన్నారు.

# 6న జాతీయ మానవ హక్కుల కమిషన్ పర్యటన

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జాతీయ మానవ హక్కుల కమిషన్ క్యాంపు సిట్టింగ్ కు ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీ బుధవారం జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని బృందం నిర్వహించే క్యాంపు సిట్టింగ్‌కు నగరంలోని లబ్బీపేట పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చేపడుతున్న ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్రానికి సంబంధించి కేసుల విచారణకు క్యాంపు సిట్టింగ్ నిర్వహించనున్నదన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించేందుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా, సభ్యులు డి.ఎం. ములే, రాజీవ్ జైన్, విజయభారతి సయాని హాజరుకానున్నార న్నారు. ఈ శిబిరంలో పౌర సమాజ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షకుల ప్రతినిధులతో కమిషన్ సమావేశం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర అధికారులు, సంబంధిత ఫిర్యాదుదారులు కేసుల విచారణకు హాజరుకానున్నారన్నారు. కమిషన్ పర్యటన ఈ విధంగా ఉందన్నారు... ఆరవ తేదీ బుధవారం ఉదయం 10.30 గంటల నుండి 12.30 గంటల వరకు క్యాంప్ సిట్టింగ్ లో కేసుల బహిరంగ విచారణ, మధ్యాహ్నం 12.30 గంటల నుండి 01.30 గంటల వరకు రాష్ట్రానికి చెందిన ఉన్నతాధికారులతో సమావేశం, తిరిగి 2.30 గంటల నుండి 03.30 గంటల వరకు సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ పౌర సమాజ సంస్థలు (సిఎస్ వో లు), స్వచ్ఛంద సంస్థలు ( ఎన్జీవోలు), హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్ (హెచ్ఆర్ డీ) లతో ముఖాముఖి. అనంతరం 3.30 నుండి 4.00 గంటల వరకు పాత్రికేయుల సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఏర్పాట్ల పరిశీలనలో సబ్ కలెక్టర్ బీహెచ్. భవాని శంకర్ ఉన్నారు.

# కొత్త హెక్టార్ వేరియంట్లు ప్రవేశపెట్టిన ఎంజి మోటార్ ఇండియా



**విజయవాడ, మార్చి 4, మేజర్ న్యూస్ :** భారతదేశపు మొట్టమొదటి ఇంటర్నెట్ ఎస్ యూవి- ఎంజి హెక్టార్లో రెండు కొత్త వేరియంట్లను విడుదల చేస్తున్నట్లు ఎంజి మోటార్ ఇండియా ప్రకటించింది. షైన్ ప్రో, సెలక్ట్ ప్రో అనే పేర్లు కలిగిన ఈ కొత్త వేరియంట్లు భద్రత డ్రైవింగ్ సౌలభ్యంతో పాటు అనేక సరికొత్త పీచర్లను, సర్వోత్కృష్టమైన సాంకేతికతను కలిగి ఉన్నాయి. చూడగానే ఆకర్షించే బయట లోపలి భాగాలను ఈ విభాగంలో అత్యుత్తమమైన విశిష్టతలు, విలక్షణమైన డిజైన్ అంశాలతో ప్రామాణికీకరించడం జరిగింది, ఎంజి హెక్టార్ ఇప్పుడు రూ.13.99 లక్షల (ఎక్స్ షోరూమ్) ఆకర్షణీయమైన ధరతో ప్రారంభమవుతుంది. తన డ్యూయల్ ప్లేన్ పనోరమిక్ సన్రూఫ్" లాంటి ఈ తరగదిలోను అత్యుత్తమమైన అంశాలను కలిగి ఉన్న ఎంజి హెక్టార్ తమ వాహనాలలో సాంకేతికతను, అత్యుత్తమ పనితీరును ఇష్టపడే ఎసుని భావి కొనుగోలుదారులకు గొప్ప విలువైన విలువైన ఆవిష్కరణ కొత్త వేరియంట్లు షైన్ ప్రొ, సెలక్ట్ ప్రో రెండూ భారతదేశపు అతిపెద్ద 14- అంగుళాల హే పోర్ట్రెయిట్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ రెండూ వైర్లెస్ యాపిల్ కార్డే & ఆండ్రాయిడ్ ,వైర్లెస్ ఫోన్ ఛార్జర్తో కలిసి అత్యుత్తమ ఇన్-కార్ ఇన్ఫోటైన్మెంట్ అనుభవాన్ని అందిస్తాయి.

ప్రతి వేరియంట్ సౌలభ్యం, అధనాతన సాంకేతికత, ఎకనామిక్ డిజైన్ల సామరస్యమైన సమ్మేళనాన్ని అందించడం ద్వారా ఈ రంగంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. మీ మార్కెట్ పరిశోధన, పారిశ్రామిక విశ్లేషణ, వినియోగదారుల ఫీడ్బ్యాక్ లలోని లోతైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ రెండు సరికొత్త వేరియంట్లను మేము ప్రవేశపెట్టడం అనేది అత్యున్నతమైన డ్రైవింగ్ అనుభవాన్ని, పనితీరును, పవర్ను అందించడానికి, తద్వారా ఎసువిలను కోరుకొనేవారికి సేవలు అందించడానికి మాకున్న అంకితభావాన్ని ఇది చాటి చెబుతోంది" అని ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా తెలిపారు.

## దళితులకు మంజూరై స్వాధీనం కాని సాగు భూమిపై ఉయ్యూరు ఆర్డీవోని నివేదిక కోరిన రాష్ట్ర ఉప లోకాయుక్త




**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ప్రొద్దుటూరు దళితులకు మంజూరై స్వాధీనం కాని సాగు భూమిపై ఉయ్యూరు ఆర్.డి.ఓ.ని రాష్ట్ర ఉప లోకాయుక్త పి.రజని నివేదిక కోరారు అని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. గత 12 సంవత్సరాలుగా 35 మంది లబ్ధిదారులకు భూమి స్వాధీనం కాని వైనం. కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ప్రొద్దుటూరు గ్రామంలో గత 12 సంవత్సరాల క్రితం 35 మంది దళితులకు సాగు నిమిత్తం పట్టా భూమి మంజూరై ఇప్పటివరకు స్వాధీనం కాని పట్టా భూముల విషయమై ఉయ్యూరు ఆర్.డి.ఓ.ను నివేదిక కోరుతూ రాష్ట్ర ఉప లోకాయుక్త పగిడి రజని ఉత్తర్వులు జారీచేశారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా కృష్ణాజిల్లా, ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ది.29-01-2024న తగు చర్యలు కొరకు రాష్ట్ర ఉప లోకాయుక్త కి ఫిర్యాదు చేయడం జరిగింది. కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ప్రొద్దుటూరు గ్రామం లో గత 12 సంవత్సరాల క్రితం వై. ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 35 మంది ప్రొద్దుటూరు గ్రామదళితులకు సాగు నిమిత్తం కేటాయించిన భూమిని ఇప్పటివరకు రెవిన్యూ అధికారులు గ్రామ దళితులకు అప్పగించనందున, ఈ విషయమై కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజబాబు, ఉయ్యూరు ఆర్.డి.ఓ. డి. రాజు తగు చర్యలు తీసుకోగలందులకు రాష్ట్ర ఉప లోకాయుక్త కి ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు.

## గ్రావెల్ రోడ్డు ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** మండలంలోని కంచల గ్రామంలో ఎంపీ (కనకమేడల రవీంద్ర కుమార్) ల్యాడ్స్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో కంచల నుండి కేతవీరుని పాడు వరకు డొంక రోడ్డుకు గ్రావెల్ ఏర్పాటు పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి 90% పనులు పూర్తి చేశామని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు.గ్రావెల్ రోడ్డు ఏర్పాటు పనులకు నిధులు మంజూరు చేసిన రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా పంచాయతీ అధికారి అవినీతిపై పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ను నివేదిక కోరిన లోకాయుక్త



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** కృష్ణా జిల్లాలో నూతనంగా ఏర్పాటు కాబడిన ఉయ్యూరు రెవిన్యూ డివిజినకు పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ అనుమతి లేకుండా డి.ఎల్.పి.ఓ. కార్యాలయాన్ని సెప్టెంబరు, 2022 లో ఏర్పాటు చేసి, ఆరోపణలు రావటంతో అక్టోబరు, 2022లో రద్దు చేసిన విషయంపై జిల్లా పంచాయతీ అధికారి ఎస్. వి. నాగేశ్వరనాయక్ పై ఉన్న అవినీతి ఆరోపణలపై రాష్ట్ర పంచాయతీ రాజశాఖ కమీషనరు నివేదిక కోరుతూ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఉయ్యూరులో ది.08-09-2022న అప్పటి కలెక్టర్ పి.రంజిత్ బాషా పేరుతో నూతన డి.ఎల్.పి.ఓ. కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ కాబడ్డాయి. ఆ డి.ఎల్.పి.ఓ. కార్యాలయాన్ని ఉయ్యూరులో కాకుండా కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయటంపై సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ అప్పటి కలెక్టరు కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదుతో కలెక్టరు కు తెలియజేయకుండా ఏర్పాటు చేసిన డిఎల్.పి.ఓ. కార్యాలయాన్ని ది.21-10-2022న రద్దు చేశారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు అవినీతికి పాల్పడి, ప్రభుత్వ అనుమతి లేకుండానే డి. ఎల్.పి.ఓ. కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. డి.ఎల్.పి.ఓ. కార్యాలయం ఏర్పాటులో జరిగిన అవినీతిపై ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ది. 27-12-2023న రాష్ట్ర లోకాయుక్త కి ఫిర్యాదు చేశారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చక్కటి పరిస్థితులు కల్పిస్తాం



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుడివాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేంద్ర బలగాలు సోమవారం సాయంత్రం కవాతు నిర్వహించారు. డి.ఎస్.పి శ్రీకాంత్ పర్యవేక్షణలో పలు ప్రాంతాల్లో పోలీస్ అధికారులతో కలిసి కేంద్రబలగాలు కవాతు చేపట్టాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో కేంద్ర బలగాలు ప్రవేశించినట్లు గుడివాడ డిఎస్పి శ్రీకాంత్ తెలియజేశారు. గుడివాడ సబ్ డివిజన్ కు సీఐఎస్ఎఫ్ 287 విభాగానికి చెందిన 92 మందిని కేటాయించారని డిఎస్పి తెలియచేశారు. గుడివాడ, పామర్రు నియోజకవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాలు, వార్డుల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పిస్తారన్నారు. ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితిలను కేంద్ర బలగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని డిఎస్పీ శ్రీకాంత్ అన్నారు. కవాతులో సీఐలు శ్రీనివాసరావు, దుర్గారావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## స్లైస్ బ్రాండ్ అంబాసిడర్గా నయనతార



**విజయవాడ, మార్చి 4, మేజర్ న్యూస్ :** ప్రముఖ శీతల పానీయ బ్రాండ్ స్లైస్ ఈరోజు తమ తాజా బ్రాండ్ అంబాసిడర్గా దిగ్గజ నటి నయనతారను నియమించినట్లు ప్రకటన చేసింది. పెప్సికో ఇండియా, స్లైస్ అండ్ ట్రోపికానా అసోసియేట్ డైరెక్టర్ అనూజ్ గోయల్ ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ నయనతారతో కలిసి, స్లైస్ మామిడి పండు ప్రియులకు ప్రముఖ పానీయంగా దాని స్థితిని పునరుద్ఘాటిస్తూ, ప్రేక్షకులతో దాని అనుబంధాన్ని బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంవత్సరాలుగా మామిడి కోరికలను తీర్చడానికి సమానమైనదిగా దేశ వ్యాప్తంగా స్లైస్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందన్నారు. మరోవైపు, నయనతార భారతీయ సినిమాలో విమర్శకుల ప్రశంసలు పొందిన నటీమణులలో ఒకరిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని, 'లేడీ సూపర్ స్టార్' గా పేరు తెచ్చుకున్నారని, ఆమె సమ్మర్ సీజన్కు మరింత ఆహ్లాదకరమైన ఉత్సాహాన్ని జోడించే వాగ్దానంతో, స్లైస్ ఈ కొత్త భాగస్వామ్యం మనోహరమైన కథనాలను అందించడంలో ముందు వరుసలో కొనసాగుతోందన్నారు. ఈ వేసవిలో బ్రాండ్ కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించనుందన్నారు. స్లైస్ అర్ యొక్క నూతన ప్రచారకర్తగా తెరపైకి రావడంపై అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం అన్నారు.

## గెలాక్సీ ఎఫ్15 5జీని ఆవిష్కరించిన శాంసంగ్




**విజయవాడ, మార్చి 4, మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, గెలాక్సీ ఎఫ్15 5జీని ఆవిష్కరించినట్లు వెల్లడించింది. ఇది వినియోగదారులకు దాని ముందు తరపు ఫోన్లతో పోలిస్తే ప్రత్యేకంగా ఉండటంతో పాటుగా తమ సెగ్మెంట్ కు మాత్రమే పరిమితమైన అనేక ఫీచర్లతో అత్యుత్తమ స్మార్ట్ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. గెలాక్సీ ఎఫ్15 5జీ తమ విభాగంలో అత్యుత్తమమైన 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఇతర ఫీచర్లలో ఈ సెగ్మెంట్లో మాత్రమే కనిపించే ఎస్అమోలెడ్ డిస్ప్లే, నాలుగు తరాల ఆండ్రాయిడ్ అప్గ్రేడ్లు, ఐదేళ్ల సెక్యూరిటీ అప్డేట్లతో పాటు వినియోగదారులు రాబోయే సంవత్సరాల్లో తాజా ఫీచర్లు, మెరుగైన భద్రతను ఆస్వాదించగలరని నిర్ధారిస్తుంది.

## పురోగమనంలో భారతీయ బీమా పరిశ్రమ



**విజయవాడ, మార్చి 4, మేజర్ న్యూస్ :** భారతదేశపు బీమా పరిశ్రమ అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉండగా, 2030 నాటికి 14 మిలియన్ల మధ్యతరగతి ప్రజలు కొత్తగా బీమా తీసుకుంటారని అంచనా వేస్తున్నట్లు పీబీ పార్ట్నర్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ధృవ్ సరిన్ పేర్కొన్నారు. "భారతదేశ బీమా మార్కెట్ వేగవంతమైన వృద్ధికి సిద్ధంగా ఉండగా, 2024 నుంచి 2028 వరకు అన్ని జి20 దేశాలను అధిగమిస్తుందని నిపుణులు అంచనా వేశారు. చాలా కాలంగా, పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను ఆర్థికంగా స్థిరమైన పద్ధతిలో సుశిక్షితులైన సలహాదారులతో భౌతిక పరస్పర చర్యను ప్రారంభించడం ప్రారంభమైంది. పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్ మోడల్ రెగ్యులేటరీ ఫ్రేమ్వర్క్లు, సాంకేతిక పురోగతుల నుంచి మద్దతు అందుకుంటోంది. జనాభాలో ఇప్పటి వరకు బీమాకు దూరంగా ఉన్న విభాగాలను చేరుకునేందుకు, ఎక్కువ మంది బీమాను స్వీకరించేందుకు ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది" అని ధృవ్ తెలిపారు.

## దివిసీమలోని అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన జర్మనీ బృందం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో జర్మనీ బృందం నాగాయలంక, కోడూరు మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. సోమవారం జర్మనీ బృందం గుజ్జల రవీంద్ర ఆధ్వర్యంలో గాంధీక్షేత్రంను పరిశీలించిన అనంతరం కోడూరు, నాగాయలంక మండలాల్లో జర్మనీ బృందం ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను పరిశీలించేందుకు మండలి బుద్ధప్రసాద్తో తరలి వెళ్ళారు. ముందుగా గాంధీక్షేత్రంలో తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ బృందం గుజ్జల గబ్రియేల, మరైకె బ్రూన్ బోల్చెర్, కెర్టిన్ మార్ గ్రిట్ మరిమానే, ఫ్రాంక్ గుంటెర్ రుపెర్స్ బెర్గర్, బుడ్డిగ జమీందార్, బుడ్డిగ రొమీళాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వసంతకు నందిగామ ప్రాంత వాసుల అభినందనలు

**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన సందర్భంగా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా నందిగామ ప్రాంతవాసులు, టీడిపి నాయకులు కలిశారు. చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి టిడిపిలోకి వచ్చిన కృష్ణ ప్రసాద్ ను అభినందించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోవెలమూడి సురేష్, చందర్లపాడు మండల సీనియర్ నాయకులు కొత్త శ్రీరామ్ మూర్తి , టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఈపూరి వినోద్, సీనియర్ పాత్రికేయులు కొంగర బ్రహ్మయ్య, పార్టీ నాయకులు వ్యాపారవేత్త కొమ్మి దుర్గాప్రసాద్, తెలుగు యువత నాయకులు వేజండ్ల వంశీ, వడ్లమూడి నరేష్, గోపాల్, మండవ భీమయ్య, శేఖర్, మురళి యూత్ సభ్యులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే వసంతకే మా మద్దతు

**సీనియర్ నేతలు సైతం వసంతకు జై కొడుతున్న వైనం**

**టీడీపీ అధినేత చంద్రబాబు ఆశయాలను సాధించే దమ్మున్న లీడర్ ఎమ్మెల్యే వసంత**

**-టీడీపీలో వాస్తవ పరిస్థితి ఏమిటో వివరించిన గరిమెళ్ళ గోపాలరావు**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు, టీడీపీ శ్రేయోభిలాషులు అందరూ మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు మా మద్దతు అంటున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి గరిమెళ్ళ గోపాలరావు అన్నారు. జి.కొండూరు మండలంలోని కవులూరు గ్రామంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. వారి బాటలో నడుస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కూడా పార్టీ కోసం శ్రమించడం శుభ పరిణామం అన్నారు. దయచేసి టీడీపీ శ్రేణులు అందరూ వసంత నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

## తిరునాళ్ల ఏర్పాటును పరిశీలించిన సీఐ హనీష్



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పునస్కరించుకొని మండలంలోని దాములూరు కూడలిలో అత్యంత వైభవంగా తిరునాల నిర్వహిస్తారు. ఈ తిరునాల ఏర్పాట్లను సిఐ హనీష్ పరిశీలించారు. దాములూరు వెళ్లి శివరాత్రికి బందోబస్త్ నిమిత్తం ఆలయ చెర్మెన్ , ఈ ఓ లతో మాట్లాడి వారికి పార్కింగ్ , షాప్స్ పెట్టె విధానం గురించి తగిన సూచనలు చేశారు. సిపి, డీసీపీ,ఎసిపి ఆదేశాల ప్రకారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిర్నాల నిర్వహిస్తామని సిఐ అన్నారు.

## ఆకృతి ప్రత్యేక చీరల విభాగం ప్రారంభం



**జబర్దస్త్ ఫేం అనసూయ భరద్వాజ్‌తో ప్రారంభోత్సవం**

**జగ్గయ్యపేట టౌన్, మార్చి 4, మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డులో నారాయణ స్కూల్ ఎదురుగా ఆకృతి షాపింగ్ మాల్‌లో ప్రత్యేక చీరల విభాగాన్ని నేడు జబర్దస్త్ ఫేం అనసూయ భరద్వాజ్ ప్రారంభించనున్నారని నిర్వాహకులు తెలిపారు.

# క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌ను ప్రారంభించిన వైసీపీ ఇంచార్జ్ పేర్ని కిట్టు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 7వ డివిజన్‌లో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ను మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి(కిట్టు) ప్రారంభించారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా క్రైస్తవులు శ్మశానం లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. వారి యొక్క ఇబ్బంది ని చూసి పేర్ని నాని ఇక్కడ కేటాయించిన 5 ఎకరాల స్థలాన్నికి చుట్టు ప్రహరీ గోడ కట్టించడం, గేట్ పెట్టించడం చేశారు.

ఈ రోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. మత పెద్దలు మాట్లాడుతూ మేము గత ప్రభుత్వంలో కలవని రాజకీయ నాయకులు లేరు కలవని ఆఫీసర్ లేరు, ఎవరు కూడా మా సమస్యా పరిష్కర దిశగా అడుగులు వేయ లేదు. కేవలం పేర్ని నాని చొరవతో మాకు ఈ రోజు క్రైస్తవు లకు శ్మశానవాటికను ఏర్పాటు చేసి చుట్టు ప్రహరీ కట్టించా డమే కాకుండా ఎప్పుడు అందుబాటులో ఉండడానికి ఒక మనిషిని ఇవ్వడం చాలా గొప్ప నిర్ణయం అని మేము మా మత పెద్దలు అందరూ కూడా పేర్ని నానికి పేర్ని కుటుంబానికి రుణపడి ఉంటాము అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడెల్లి డేవిడ్, 7వ డివిజన్ కార్పొరేటర్ పడమట రేవతి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇంచార్జ్ లు, మత పెద్దలు, క్రిస్టియన్ యూనియన్ నాయకులు, పాస్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చిన జగనన్న

## డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గం 15 డివిజన్ రామలింగేశ్వర నగర్ 72వ సచివాలయంలో 68, 69, 70, 71, 72వ సచివాలయం సంబంధించిన 400 మంది లబ్ధిదారులకు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంచే మంజూరయిన ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించి ఆ పట్టాలను పేదలకు అందజేసామని డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అన్నారు. సోమవారం ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ పట్టాలను పేదలకు అందించే కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ పేదలందరికి ఇళ్ళు అనే ప్రతిష్టత్మక కార్యక్రమం ఒక్క వైఎస్సార్సీపీ పార్టీకి, ఒక్క సీఎం వైస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే సాధ్యం అని, ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలని పూనుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లారావు, సచివాలయం సిబ్బంది, ఆర్పీలు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి





## వాలెంటీర్లకు వందనంలో సర్నాల తిరుపతిరావు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్నాల తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ.. వాలెంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని, ఎక్కడా కూడా అలసత్వం అనేది లేకుండా మీ పరిధిలో ఉన్నా వివిధ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తూ... ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని అలాగే వాలెంటీర్లు అందరూ పోటీతత్వంతో పని చేయాలని సూచించారు.

అనంతరం వివిధ వార్డ్ సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు వందనం పేరిట ప్రోత్సాహకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు ,ముఖ్య నాయకులు , కౌన్సిలర్లు , కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

# నకిలీ ఇళ్ల పట్టాల మంజూరుకు యత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**టీడీపీ - జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, మార్చి 3, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో నకిలీ ఇళ్ల పట్టాలు కేటాయించి ఓటర్లను ప్రలోభపెట్టి మోసగించాలని ప్రయత్నిస్తున్నారని అలాంటి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని గన్నవరం నియోజకవర్గ టి.డి.పి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు జిల్లా కలెక్టరుకు, ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ వ్రాశారు. లేఖ సారాంశం ఐదు సంవత్సరాల క్రితం వల్లభనేని వంశీ బాపులపాడు మండలంలో 11000 మంది ఓటర్లకు నకిలీ ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ దానిని ఉల్లంఘించారని, ఆ సమయంలో అతనిపై, దానితో సంబంధం ఉన్న ఇతర వ్యక్తులపై క్రిమినల్ కేసులు, ఫోర్జరీ కేసులు నమోదయ్యాయని, అయితే ఆ తర్వాత ఆయన పార్టీ మారడంతో ఆ కేసుల నుంచి తప్పించుకోగలిగారని తెలిపారు. ఇప్పుడున్న పార్టీలో కూడా అతను అదే పని చేయడానికి ప్రయత్నిస్తున్నారని, నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ఓటర్లకు నకిలీ ఇంటి పట్టాలు ఇస్తున్నారని, ఐదు సంవత్సరాల క్రితం ఈ ఉదంతం పట్ల అతనిపై, ఇతర సంబంధిత వ్యక్తులపై తాను కేసు కూడా పెట్టినట్లు, దురదృష్టవశాత్తు వారు ఆ సమయంలో తప్పించుకున్నారని, ఇప్పటికీ కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఇది అతను పదేపదే చేస్తున్న తప్పుడు అభ్యాసమని కాబట్టి ఈ విషయంపై వారి కార్యకలాపాలను నిశితంగా గమనించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇలాంటి కార్యకలాపాలను అరికట్టడంతోపాటు, అతనికి సహకరిస్తున్న రెవెన్యూ అధికారులుఇతర ప్రభుత్వ ఉద్యోగులపై కూడా కఠిన చర్యలు తీసుకుని నిర్ధారించవలసిందిగా కోరారు. ఈ నకిలీ ఇంటి పట్టాలు ఇప్పటికే కేటాయించబడ్డాయని, ఇలాంటివి పునరావృతం కాకుండా రెవెన్యూ అధికారులకు గట్టి ఆదేశాలు ఇవ్వాలని లేఖ ద్వారా కోరారు.

# నాలుగో రోజుకు చేరిన పసుపు రైతులు రిలే నిరాహార దీక్షలు



దుగ్గిరాల, మేజిన్ న్యూస్ : దుగ్గిరాల రైలు పేటలోని శుభ0మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో అగ్నిప్రమాదం జరిగి 4 4రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించ చలేదని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నాలుగో రోజు పసుపు రైతులు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. కోల్డ్ స్టోరేజ్లో పసుపు పంట నిలువ చేసుకున్న రైతులకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె .ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర పసుపు రైతు సంఘం కన్వీనర్ జొన్న శివశంకర్ హాజరై రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఉపాధ్యక్షులు మొలక శివసామిరెడ్డి, బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జెట్టి .బాలరాజు, మండల రైతు సంఘం అధ్యక్షులు యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు,పోతురాజు రైతులు రంగారెడ్డి, చంద్రశేఖర్ రమేష్ ,నాగేశ్వరరావు, ఆంజనేయులు, లోకేష్ ,ప్రతాపరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న జరిగే చలో అమరావతి ను జయప్రదం చేయండి - నీలా జోజి బాబు

పొన్నూరు మేజర్ న్యూస్ : వికలాంగుల హక్కుల సాధన కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 9న జరిగే చలో అమరావతి వికలాంగుల మహా గర్జనను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలా జోజి బాబు పిలుపునిచ్చారు. స్థానిక నేతాజీ నగర్లో నాగేంద్ర స్వామి పుట్ట వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మార్చి 9 న చలో అమరావతి వికలాంగుల మహా గర్జన పోస్టర్ ను వికలాంగులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ కన్వీనర్ చిట్టినేని సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురవుతున్న వి మొత్తం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమానికి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో మార్చి 9న చలో అమరావతి వికలాంగుల మహా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్టు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 3000 నుండి 6000 రూపాయలకు పెంచాలని రద్దయిన పెన్షన్లను పునరుద్ధరించాలని ఆయన కోరారు. వికలాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన దివ్యాంగుల జన సైనికుడు గోఫున ఆదిశేషు, సిపిఐ ఎంఎల్ కార్యదర్శి కోగంటి రామకృష్ణ, వికలాంగుల హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు పద్మ వాసు మహిళా అధ్యక్షురాలు కర్నాటి వెంకటరమణ పెద్ది బోయిన పద్మావతి తదితర వికలాంగులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదాతో రాష్టానికి ఎంతో మేలు - కాంగ్రెస్ నేత జెడి శీలం



తుళ్లూరు మేజర్ న్యూస్ : ప్రత్యేక హెూదా తో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హెూదాము కట్టుబడి ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు జేడి శీలం పేర్కొన్నారు రాజధాని రైతులకు కాంగ్రెస్ రాజధాని, పునర్వ్యవస్థీకరణ చట్టం లోని అంశాలపై ఈ నెల 7 వ తేదీన గుంటూరులో జరిగే న్యాయ సాధన సభలో రాజధాని రైతులు భాగస్వాములు కావాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్స్ పార్టీ నాయకులు జేడీ శీలం పిలుపునిచ్చారు. 7న గుంటూరులో జరిగే సభలో అమరావతి గళం వినిపించాలన్నారు. సోమవారం జేడీ శీలం,సుంకర పద్మశ్రీ,రాజధాని ప్రాంత కాంగ్రెస్స్ నాయకులు తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో రైతు జెఎసి నాయకులతో సమావేశమ య్యారు. అనంతరం రైతులు, మహిళల నుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర రాజధాని అమరావతే నని రాహుల్ గాంధీ స్పష్టం చేశారని జేడీ శీలం చెప్పా రు. ప్రత్యేక హెూదా ఇవ్వకుండా బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేసిందని అన్నారు. ప్రత్యేక హెూదా వల్ల హిమాచల్ ప్రదేశ్ లో రెండు వేలు,ఉత్తరాఖండ్లో 20 వేల పరిశ్రమలు వచ్చాయని, తద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు,అనేక రాయితీలు లభించాయని చెప్పారు. వ్యవసా యాధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు లేక అన్ని రంగాల్లో ఆదాయం గణనీయంగా తగ్గిందని చెప్పారు. ప్రత్యేక హెూదా పొందడానికి రాష్ట్రానికి అర్హతలు లేవని అన్నారని,అర్హతలు కాదు జరిగిన అన్యాయం చూసి హెూదా ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నా నన్నారు. పోలవరం ప్రాజెక్టు ను కేంద్రమే నిర్మించాలని చట్టంలో ఉన్నప్పటికీ బిజెపి గాలికి వదిలేచిందన్నారు. కేంద్రంలో 10 ఏళ్లు బిజెపి, రాష్ట్రంలో టిడిపి,వైసిపి చెరో 5 ఏళ్లు అధికా రంలో ఉన్నా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేక పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణానికి,విభజన హామీల అమలుకు నిధులు ఎందుకు ఇవ్వలేదో న్యాయ సాధన సభలో నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. అమరావతిలో రాహుల్ గాంధీని పర్యటింప జేస్తామన్నారు. న్యాయ సాధన సభకు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ తదితర పార్టీల నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. ఆరడుగుల బుల్లెట్ షర్మిల అని, సభకు వచ్చిఆమె ప్రసంగాన్ని వినాలని జేడీ శీలం కోరారు. అమరావతి రైతులు, మహిళలు చేస్తున్న దీక్షల్లో న్యాయ సాధన సభ ఒక భాగ మన్నారు. అనంతరం వెలగపూడి రైతు దీక్షా శిబిరంలో మాట్లాడారు. ఈ. కార్యక్రమంలో కాంగ్రెస్స్ నియోజకవర్గ నాయకులు చిలకా విజయ్ కుమార్ అమరావతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,కొమ్మినేని సురేష్,కంచర్ల గాంధీ,కె బాబు,రైతు జెఎసి నాయకులు ధనేకుల రామారావు,జి స్వరాజ్య రావు, పువ్వాడ సుధాకర రావు, జూజాల చలపతి రావు,కాటా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# చౌడవరంలో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు 26వ డివిజన్ పరిధి చౌడవరం (చెక్క) రాజీవ్ గృహ కల్ప గల సచివాలయం – 1 నందు "జగనన్న ఇళ్ళ పట్టాల పంపిణీ" కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పేదలకు జీవన ప్రమాణంలో అవసరమగు ప్రతి అవసరాన్ని పథకాల రూపంలో అందిస్తున్న ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మాత్రమే కాకుండా అగ్రవర్ణంలోని పేదలకు కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నాయకుడు మన జగనన్న అని సూచించారు. అనంతరం ఇళ్ళ పట్టాలు మంజూరు అయిన లబ్ది దారులకు పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి, వైసీపీ నాయకులు శ్యాంబాబు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ క్లైములు త్వరగా పరిష్కరించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల విధులకు సంబందించి ఓటర్ల నుండి అందే క్లైమ్స్ 3 రోజుల్లోగా పరిష్కారం చేయాలని, గడువులోగా క్లైమ్స్ పరిష్కారం చేయకుంటే బిఎల్ఓతో పాటు సూపర్వైజరి అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఓటర్ల నుండి అందే క్లైమ్స్ పరిష్కారం, విధుల కేటాయింపుపై సూపర్వైజరి అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిఎల్ఓలకు ఓటర్ల జాబితాపై క్షేత్ర స్థాయిలో అందే అర్జీలు, ఫిర్యాదులను 3 రోజుల్లో పరిష్కారం చేయాలని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల విధులు సమర్ధవంతంగా జరిగేలా నగరపాలక సంస్థ సూపరిండెంట్లను తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. విధులు కేటాయించబడిన సూపరిండెంట్లు తమ పరిధిలో సెక్టోరల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. బిఎల్ఓలు తప్పనిసరిగా ఈఆర్ఓ అనుమతితోనే సెలవులు తీసుకోవాలని, అనధికార సెలవులు తీసుకుంటే వారిపై చర్యలు తీసుకోవడానికి సూపర్వైజరి అధికారులు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. క్లైమ్స్ పరిష్కారంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను పూర్తి చేసి, ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన పనుల పై ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, వెంకట లక్ష్మీ, నిరంజన్, ఎస్.ఈ. సుందర్రామి రెడ్డి, మేనేజర్ శివన్నారాయణ, సూపర్వైజరి అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు రూరల్ అడవి తక్కెళ్ళపాడు లో ఉన్న సాంఘిక సంక్షేమ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర వసతి గృహమునందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో (సత్తనపల్లి) సెల్లో పెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ యూకే రాజు స్నేహితుల సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ. కార్యక్రమానికి ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేఎల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ , అసోసియేటెడ్ డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ కన్వీనర్ ఫర్ ది ఉమెన్ డెవలప్మెంట్ డాక్టర్ కె రూత్ రమ్య మాట్లాడుతూ సమయము సంపద లాంటిదని దానిని గౌరవించాలి ప్రేమించాలి ఉపయోగించుకోవాలి అప్పుడే మన అభివృద్ధి విజయాలు ఉంటాయని, శ్రద్ధతో వేసే ప్రతి అడుగు అద్భుతాలను ఆశ్చర్యాలను అందిస్తూ ఉంటుందని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు, మరొక ముఖ్య అతిథి స్కాలర్స్ (RRB కోచింగ్ సెంటర్ ) డైరెక్టర్ టీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఎవరైతే అమ్మానాన్న మాటలు ఉపాధ్యాయుల మాటలు వింటారో వారే జీవితంలో విశ్వ విజేతలు అవుతారని తెలిపారు . హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు విద్య మాట్లాడుతూ ఏ విద్యార్థి ప్రగతికైనా సమర్థవనరు . ప్రతి విద్యార్థి వ్యక్తిని సమర్ధ ప్రగతి శీల వనరుగా తీర్చిదిద్దేది కేవలం చదువు మాత్రమే అని అన్నారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ కొండారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మి విజయ్ భాస్కర్, ప్రేమ్ కుమార్ ఉపాధ్యాయులు నాగభూషణం విశ్వేశ్వరరావు విద్యార్థులు లు పాల్గొన్నారు

# రైతు సంఘం నాయకులు సబ్ కలెక్టర్ కు వినతిపత్రం

తెనాలి,మేజర్ న్యూస్: కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదం జరిగి 46 రోజులు గడుస్తున్నా రైతుల పదుతున్న ఆవేదనకు ముగింపు రాకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు వి కృష్ణయ్య అన్నారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ కు పసుపు రైతులకు జరుగుతున్న జాప్యంపై లిఖిత పూర్వకమైన వినతి పత్రం సమర్పించారు. ప్రమాద ఘటనలో ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్న సబ్ కలెక్టర్ తో సుదీర్ఘంగా మాట్లాడారు. అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం జోక్యంచేసుకున్నా కూడా పసుపు రైతులకు పూర్తి ప్రమాదభీమ అందకపోవదంపట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఈ ఘటనపై ఎందుకు తాత్సారం చేస్తుందో అంతుఅట్టడం లేదన్నారు.రైతులు వెల్లడించిన లిస్టుకన్నా 30వేల అదనపు బస్తాలు లిస్టును ప్రభుత్వానికి సమర్పించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. సరైన పద్దతిలో ప్రమాద భీమా కట్టకపోవదం కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికలకు ముందే పసుపు



రైతుల సమస్యను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజి ఘనలో నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఘటనకు బాధ్యులైన యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకుని వెంటనే నష్టపరిహారం ప్రకటించాలన్నారు. ఇన్సూరెన్సు ఏర్పాట్లను బాధ్యులు పరిశీలించాలన్నారు. జనవరి 19న జరిగిన అగ్నిప్రమాద ఘటనలో నష్టపోయిన రైతులపట్ల ప్రభుత్వం చొరవ తీసుకోకపోడం, ఘటనపై సబ్ కమిటీ రిపోర్ట్ ఇప్పటివరకూ ఇవ్వకపోవడం శోచనీయమని రైతు సంఘం జిల్లా కన్వీనర్ జొన్న శివశంకరరావు అన్నారు. మార్కెట్ యార్డు అలాగే యాజమాన్యం ప్రకటించిన లెక్కల్లో మార్పులున్నాయన్నారు. రైతులకు రూ. 100 కోట్లు నష్టంవాటిల్లినా కమిటి నివేదిక పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయటం సోచనీయ మన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రమాద బీమాతో పాటు విపత్తుల నిధి నుండి క్వింటాల్ కు రూ 13 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇకనైనా ప్రభుత్వం సహకరించకపోతే మార్చి ఒకటి నుంచి నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య, ములకా శివసాంబిరెడ్డి పాల్గున్నారు.

# ప్రజల ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలి



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావీయకుండా నిర్వహించాలని తెనాలి డిఎస్పీ రమేష్ అన్నారు.వచ్చే ఎన్నిల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం రూరల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పెదరావూరు,అంగలకుదురు సంగంజాగర్లమూడి గ్రామాలలో కేంద్ర బలగాతో డీఎస్పీ రమేష్,రూరల్ సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ పి.కోటేశ్వరరావు వారి సిబ్బంది అందరు కలిసి కవాతు నిర్వహించి ఎలక్షన్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని డిఎస్పీ తెలిపారు.

# అలరించిన భక్తిగాన లహరి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆలయప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సోమవారం జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగీత విద్వాంసులు యిమ్మడి అంజనీదేవి, డాక్టర్ కుసుమ, యశోధ, యోగేశ్వరి, భారతి, విశ్వపావని, రమామహేశ్వరి, బ్రహ్మేశ్వరి లు తమ గాత్రధారణలో పలువురు వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై శాయి, తబలాపై బాలాజీ వాయిద్య సహకారం అందించారు.

# మత్స్య సంపద యోజన పథకాన్ని పక్కాగా అమలు చేయాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మత్స్యకారులకు ఆక్వా రైతులకు ఆదాయం రెండింతలు చేయడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచడం కోసం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య ఉత్పత్తుల వినియోగాన్ని పెంచుతూ తద్వారా ప్రజలకు పోషక ఆహార విలువలతో కూడిన ఆహారం అందించాలనే ఉద్దేశంతో రీటైల్ అవుట్ లెట్లను ఫిష్ ఆంధ్ర బ్రాండ్ తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మత్స్య ఉత్పత్తుల తలసరి వినియోగాన్ని 8.2 కే.జీ ల నుండి 20 కే.జీ ల వరకు పెంచాలనేది ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామ /వార్డు సచివాలయ స్థాయిలో ఈ ఫిష్ ఆంధ్ర రీటైల్ అవుట్ లెట్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలందరికి మత్స్య ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖాధికారి గాలి దేముడు వివరిస్తూ జిల్లాల్లో 80 మినీ ఫిష్ వెన్డింగ్ యూనిట్ల లక్ష్యం కాగా, 68 మినీ ఫిష్ వెన్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీటిలో ఇప్పటికే 66 షాప్ లు వ్యాపారాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అదే విధంగా మిగిలిన యూనిట్లను త్వరలో వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ జిల్లా స్థాయి సమావేశంలో ఒక డైలీ రెగ్యులర్ యూనిట్, ఒక ఇన్సులేట్ వాహనం , ఒక త్రిచక్ర వాహనం మరియు ఒక రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం యూనిట్ కు కమిటీ అనుమతించడం జరిగింది. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్ కే.స్వాతి , డీఆర్ఓ పెద్ది రోజా, ఆర్డిఓ పి.శ్రీఖర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు , ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఉమామహేశ్వరరావు , ఎల్ డీ ఎం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపి గెలుపు ఖాయం

పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గంలో తిరిగి వైఎస్ఆర్సిపి గెలుపుకి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళి కృష్ణపిలుపు నిచ్చారు. వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగాఅంబటి మురళి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అతి పెద్ద బాధ్యతను నాపైన ఉంచారన్నారు. అయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడానికి నేను సిద్ధం గా ఉన్నానని నినదించారు. అందరి సమిష్టి కృషి వల్లనే గెలుపు సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపు కోసం కృషి ఆయన కోరారు. పొన్నూరు శాసనసభ్యులు %డ% గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూఅభివృద్ధి విషయంలో పది అడుగులు ముందే ఉంటాం కానీ



వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. గత ప్రభుత్వాలలో చేయలేని పనులను మన ప్రభుత్వం వచ్చిన తరువాత చేసాం అన్నారు. 2019 లో ఈ పొన్నూరు నియోజకవర్గంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడటానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదేవిధంగా 2024 లో కూడా అఖండ మెజారిటీతో అంబటి మురళి కృష్ణ గెలిపించాలని కోరారు. 2019లో జగన్మోహనరెడ్డి నాపైన నమ్మకంతో చివరి నిమిషంలో నన్ను పొన్నూరు నియోజకవర్గానికి పంపడం జరిగిందని, దేవుడు ఆశీస్సులు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి వలన గెలవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిదంగా 2024లో చివరి నిమిషంలో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను నియమించారు. కచ్చితంగా అత్యధిక మెజారిటీతో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని గెలవబోతున్నాం అని అన్నారు. ఇప్పటి వరకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి నేను తోడుగా,అండగా ఉంటానని హామీ ఇస్తున్నానన్నారు. ఈకార్యక్రమములో పొన్నూరు పట్టణ మరియు రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు మరియు వై.యస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల నయవంచకుడు జగన్ రెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బీసీలను ఇంతగా మోసం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్ర చరిత్రలో మరొకరు లేరని , బీసీల నయవంచకుడు జగన్ రెడ్డి అంటూ జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరగనున్న బీసీ డిక్లరేషన్ బహిరంగ సభకు తరలిరావాలని టీడీపీ బీసీ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పేరయ్య ఆధ్వర్యంలో జనసేన , టీడీపీ నాయకులతో శ్రీనివాసరావుతోటలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం , సంక్షేమానికై గత ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలన్నింటినీ రద్దు చేసిన బీసీల ద్రోహి జగన్ అంటూ మండిపడ్డారు. బీసీ కులాల్లో కొన్నిటికి ఎంతో ఆర్భాటంగా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి రూపాయి కూడా నిధిని కేటాయించలేదని దుయ్యబట్టారు. చివరికి పార్టీ పదవుల్లోనూ బీసీలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. మాట్లాడితే నా బీసీలు అంటూ తియ్యగా మాట్లాడుతూనే బీసీల జీవితాలను చిన్నాభిన్నం చేశారన్నారు. ఆ మాటలన్నీ గుండె లోతుల్లోంచి వచ్చినవి కావని , పెదాల మీద నుంచి వస్తున్నవే అంటూ ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి కపట ప్రేమను , చేసిన అన్యాయాన్ని ప్రతి బీసీ సోదరుడూ గమనిస్తూనే ఉన్నారని ఆళ్ళ హరి అన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీల ఆగ్రహాన్ని వైసీపీ చవిచూడపోతుందని టీడీపీ బీసీ నేత పేరయ్య అన్నారు. మంగళవారం చంద్రబాబు , పవన్ కల్యాణ్ లు పాల్గొనే బీసీల డిక్లరేషన్ సభకు పెద్దఎత్తున బీసీలు తరలిరావాలని ఆయన కోరారు. సమావేశంలో రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్, 22 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ నాగూర్, షేక్ గౌస్, ఆదాం, కోలా మల్లి, నైజామ్ బాబు, జిలాని, కరీమ్, పూసల శ్రీను, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నుంచే మాడు పగిలే ఎండలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : ఏపీలో మార్చి నుంచే తీవ్రస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే సూచనలు ఉన్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాల్లో చాలా చోట్ల 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది. ఏప్రిల్, మే నెలల్లో ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని పేర్కొంది. తీవ్రమైన వేడిగాలుల కారణంగా ప్రజలు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వడగాలుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఫోన్లకు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులు నిర్ణయించారు. ఎండలపై సమాచారం కోసం విపత్తు నిర్వహణ సంస్థలో 112, 1070, 18004250101 టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేశారు. కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాల్లో తీవ్రంగానూ.. అల్లూరి, కోనసీమ, విశాఖ, ప్రకాశం, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు.

# కూర 'గాయాల'తో విషతుల్యం!?



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇంట్రో.......రంగుల కూరగాయల వెనక విషతుల్యమైన రసాయనాల చరిత్ర ఉంది కూరగాయల తోటలపై అడ్డుగోలుగా ప్రమాదకరమైన పురుగుమందులను. పిచికారి చేయడం వల్ల ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని గాలి, నీరు కలుషితమై అన్ని రకాల ప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. పర్యావరణ మిత్రులు అంతరించిపోయాయి. నిత్యం కూరగాయ తోటలో ప్రమాదకరమైన మందులను పిచికారి చేయడం వల్ల ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రిపాలవుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదం నుంచి బయటపడి బ్రతికినా అవిటి బతుకు తో కొందరు జీవచ్ఛవాలుగా మారుతున్నారు. దీనిపై శాస్త్రవేత్తలు పరిశోధన చేసినా అవి వెలుగులోకి రావడం లేదు......... మార్కెట్లో లో.విషపూరిత కూరగాయలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. భూగర్భ జలాలు ఒక ప్రక్క కలుషితం అవుతుంటే మరో ప్రక్క కూరగాయ తోటలను బ్రతికించుకునేందుకు ప్రమాదకరమైన పురుగుమందులను యదేచ్ఛగా వాడుతున్నారు. ఒకప్పుడు పరిశుద్ధమైన భూగర్భ జలాలు లభ్యమయ్యే ఉమ్మడి గుంటూరు జిల్లాలో నేడు భూగర్భ జలం కూడా కలుషితమైపోయింది. కృష్ణానదిపరీవాహక ప్రాంతాలో పండిస్తున్న కూరలుకూడా విషతుల్యంగామారుతున్నట్లు. ఆందోళనకర స్థితిలో లెటడ్ పరిణామం కూరగాయల్లో కనిపిస్తోంది. ఇది మూత్రపిండాలు, ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విషతుల్యమైన కూరగాయలు వినియోగించడం వల్ల మెదడు సంబంధిత వ్యాధులు, చిన్నారులకు మానసిక రుగ్మతలు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక చోట్ల మురుగునీరు పరివాహక ప్రాంతాల్లో కలుషిత జలాలతో కూరగాయలు పండిస్తున్నారు. వీటిని ఎక్కువ రోజులు నిలవ ఉండేందుకు అక్రమ పద్ధతులు అవలంబించడంతోపాటుఅధిక దిగుబడుల కోసం క్రిమిసంహారక ఎరువులువినియోగిస్తున్నారు. దీంతో అవి సహజగుణంకోల్పోతున్నాయి. కూరగాయలు, పండ్లు నిల్వలో తేడా ఉండటం, వాటిని వినియోగించిన ప్రజలు రోగాలబారిన.పడుతున్నారు

**పోషకాల గని గా స్వచ్ఛ కూరగాయలు**

సాధారణంగా కూరగాయల్లో విటమిన్లు, ప్రోటీన్ల లాంటి పోషక పదార్థాలు ఉంటాయి. కానీ, దేశవ్యాప్తంగా పలు మార్కెట్లలో అమ్ముతున్న కూరగాయల్లో మాత్రం విష ప్రభావం ఉంటున్నట్లు తెలుస్తోంది. మానవ తప్పిదాల కారణంగా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి. కలుషితమైన జలం కూరగాయల్లోకి పాకుతోంది. వివరాల్లోకి వెళితే.. నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేసిన ఓ పరిశోధనలో భయంకరమైన నిజాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా పలు పరీవాహక ప్రాంతాల్లో పండిస్తున్న కూరగాయల్లో భారీ స్థాయిలో 'లెడ్' పరిమాణం ఉందని నిర్ధరించారు. వీటిని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్, అవయవాలు దెబ్బతినడం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, మెదడు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తేల్చారు. చిన్నపిల్లల్లో మానసిక సమస్యలు సైతం తలెత్తే ముప్పు ఉంది. పంటపొలాలు, వ్యవసాయ క్షేత్రాల నుంచి తెచ్చిన ఈ కూరగాయలను కొన్నిచోట్ల ప్రజల్లోనూ, మరి కొన్నిచోట్ల ఏసి గోడౌన్ లోను ఎక్కువ కాలం నిలువచేసి మార్కెట్లకు ప్ర తరలిస్తున్నారు. అక్కడి నుంచి వారాంతపు సంతలు, వీధుల్లోని చిన్న చిన్న దుకాణాలకు వీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణాల్లో ఉండే ప్రజానీకం వీటిని ఎక్కువ శాతం వినియోగిస్తున్నారు. ఆయా మార్కెట్ల నుంచి సేకరించినకూరగాయలను పరీక్షించి చూడగా.. కొత్తిమీర, పాలకూరల్లో సాధారణ స్థాయిని మించి లెడ్ ఉన్నట్లు చెబుతున్నారు. కూరగాయల్లో లెడ్ పరిమాణం ఒక కిలోకి 2.5మి.గ్రా ఉండాల్సి ఉండగా.. కొన్నిచోట్ల.మాత్రం 2.8మి.గ్రా నుంచి గరిష్ఠంగా 7 మి.గ్రా వరకు ఉందట. లెడ్ మినహా నికెల్, క్యాడ్మియం, మెర్క్యురీ మాత్రం సాధారణ స్థాయిలోనే ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. పెయింట్, పాలిథీన్, ఆటోమొబైల్ విడిభాగాలల కాల్పుల వల్ల నదీ జలాల్లో, భూగర్భ జలాల్లో లెడ్ పరిమాణం పెరుగుతుండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ప్రజలు విషాన్నే ఆహారంగా తీసుకునే పరిస్థితి దాపురించింది. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు ఇలా అన్నింటిపై అధిక దిగుబడుల కోసం యథేచ్ఛగా పురుగు మందులను వాడుతోండటంతో వాటిని తీసుకునే వారు పలు వ్యాధుల భారిన పడ్తున్నారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తూ, పురుగు మందుల వాడకాన్ని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉంది. మార్కెట్‌లో ఆకుకూరలు, బెండకాయ, టమాటా, మిర్చి, క్యాలిఫ్లవర్, వంకాయ ఇలా అన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసే ముందు ఓసారి వాసన చూస్తే వాటిపై పిచికారి చేసిన రసాయనాల అవశేషాలు గుప్పుమంటాయి. వీటిని కంటితో గుర్తించలేరు.. వాటిని నీటిలో కడగకుండా వంట చేశారా ఇక అంతే.. ఆహారం కాస్తా విషతుల్యంగా మారుతుంది. ప్రస్తుతం కూరగాయలు పండించే రైతుల దిగుబడుల కోసం ఏదేచ్ఛగా క్రిమి సంహార మందులను వాడుతున్నారు. ప్రస్తుతం కూరగాయలు, పండ్లను పండించడం కోసం ఎంతటి విష తుల్యమైనా వ్యాపారులు, రైతులు వాడేస్తున్నారు.. వారికి ప్రజారోగ్యం కంటే ధనార్జనే అధికంగా మారింది. ఇష్టారాజ్యంగా పురుగు మందులను వాడేస్తూ కూరగాయలను, పండ్లను పండిస్తున్నారు. తక్కువ సమయంలో వాటిని మార్కెట్‌కు తరలిస్తే డబ్బులను ఆర్జిస్తూ.. ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు.. డబ్బులు ఇచ్చి ఆరోగ్యాన్ని నాశనం చేసుకునేలా వ్యాపారులు పురుగు మందులతో కూరగాయలు, పండ్ల వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రతి మనిషి రోజుకు 280 గ్రాముల కూరగాయలు ఆహారంగా తీసుకోవాలి. ప్రస్తుతం 120 గ్రాముల నుంచి 140 గ్రాముల వరకు తీసుకుంటున్నారు. పల్లెలలో 50 శాతం కూడా కూరగాయలు ఉత్పత్తి కావడం లేదు. కూరగాయల ఉత్పత్తుల అత్యవసరం దృష్ట్యా సాగవుతున్న వాటిని రక్షించుకునేందుకు.. దిగుబడిని పెంచుకునేందుకు రైతులు విచక్షణా రహితంగా పురుగు మందులను వినియోగిస్తున్నారు. పరిమితికి మించి పురుగు మందుల అవశేషాలు వాడటం వలన భయంకరమైన వ్యాధులు వచ్చే ఆవకాశాలు ఉన్నాయి. జిల్లాలో సేంద్రియ సాగు విధానం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల ప్రతి ఏటా రూ.కోట్లలో పురుగుల మందు వ్యాపారం కొనసాగుతోంది. దీనిలో సింహభాగం కూరగాయల తెగుళ్ల నివారణకే వినియోగిస్తున్నారు. దీంతో జిల్లా వాసులు కూరగాయలను కొనడం వలన సరికొత్త ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. పండ్లు, కూరగాయల్లో విషతుల్యాలు తాజా కూరగాయలతో పాటు పండ్లలోనూ పురుగు మందుల అవశేషాలు ఉంటున్నాయి. వీటిని ఆహారం ద్వారా తీసుకున్నవారు నాడీ సంబంధ వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని వైద్యులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పాలకూర, గోంగూర, తోటకూర, మెంతి, బెండ, టమాట, వంకాయ, క్యాబేజీ, క్యాలిఫ్లవర్ పంటలకు తెగుళ్ల బెడద ఎక్కువగా ఉంటుంది. దీంతో విషపూరితమైన రసాయనాలను పిచికారీ చేసి రోజు విడిచి రోజు ఆకు కూరలు, కూరగాయలను మార్కె ట్‌కు తరలిస్తున్నారు. వాటిని తినడంతో తరచూ దగ్గు, జలుబు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు పురుగు మందులు వినియోగించిన ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తినడం వల్ల వస్తున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. నిగనిగలాడే కూరగాయలు, పండ్లలోనూ విషతుల్యాలు ఉంటున్నాయంటున్నారు. వాటిని ఇష్టంగా కొని ఆరోగ్యపరంగా కష్టాన్ని తెచ్చుకునే పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఈ పంటలు సాగు చేసే రైతులు పురుగు మందులు



వాడటమేనని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**చైతన్యం ఏదీ..** రైతులు పండించే కూరగాయ పంటలకు సలహాలు, సూచనలు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించే అధికారులు పూర్తిస్థాయిలో లేరు. దీంతో వారు పంటలకు ఆశిస్తున్న తెగుళ్లు, చీడ పీడల నివారణకు, అధిక దిగుబడులను పెంచుకునేందుకు రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు. పెస్టిసైడ్ దుకాణాల వారు ఇచ్చిందే వాడటం తప్ప వారికి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న దాఖలాలు అంతంత మాత్రమే. అధికారులు రైతులను చైతన్య పరిచి ప్రత్యామ్నాయ విధానాలతో పంటలను సాగు చేయించాల్సిన బాధ్యత అధికార యంత్రంగాంపై ఉంది. ఇందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించాలి. అప్పుడే ఈ విధానంలో మార్పు వస్తుంది. కోసే ముందు పిచికారి చేయొద్దు కూరగాయల మొక్కలపై పురుగు కనిపించినా, తెగులు కనిపించినాహక్సాకొనజోల్, మోనోక్రోటోఫాస్, ఇథియాన్, సైపర్‌మిత్రిన్, క్లోరిఫైరిఫాస్, ఎసిఫేట్ వంటి మందులను రైతులు పిచికారి చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల పురుగు మందు అవశేషాలు కూరగాయలపై ఉంటాయి. పంట కోసే పదిరోజుల ముందు ఈ మందులను చల్లకూడదు. మొక్క మెత్తదనం కోసం, కాయసైజు పెరగడం కోసం సేఫ్, కాల్షియం, నైట్రోజన్, మెగ్నీషియం, బోరాన్ ఉండే సూక్ష్మ పోషక ఎరువులను వాడతారు. వీటి ప్రభావం తక్కువైనా వారం పాటు రసాయన అవశేషాలుకూరగాయలపై ఉంటాయి. వ్యవసాయం, ఉద్యాన శాఖ అధికారుల సూచనల కన్నా పురుగుమందుల దుకాణాల డీలర్లు చెప్పే మందులకు రైతులు అధిక ప్రాధాన్యం ఇస్తుండటం విచారకరం. అవగాహన శూన్యం సేంద్రియ విధానంలో కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నా వారు పెద్దగా దృష్టి సారించటం లేదని అధికారులువాపోతున్నారు. గ్రామాల్లో రైతులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు పేర్కొంటున్నారు. పురుగు మందులు పిచికారీ చేస్తే వాటి ప్రభావం 10 నుంచి 15 రోజులవరకుకూరగాయలపైఉంటుంది. ఈవిషయంలో కొనుగోలు దారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. వ్యాధులు వచ్చే అవకాశం రసాయన ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేసిన కూరగాయలు తినడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. విషతుల్యమైన కూరల వల్ల నాడివ్యవస్థ, నరాల వ్యవస్థ దెబ్బతింటుంది.. కాలేయం పనితీరు పాడయ్యే అవకాశం ఉంటుంది. మూర్ఛ వచ్చే ఆవకాశం ఉంటుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోయి చిన్నచిన్న వ్యాధులకు కూడా శరీరం తట్టుకోదు. తరచూ జలుబు, తలనొప్పి వస్తుంది. నీరసంగా ఉంటుంది. కొన్ని మందుల వల్ల క్యాన్సర్ వంటివి కూడా సోకే ప్రమాదం ఉంది. ఇలాంటి వ్యాధులనుంచి బయట పడేందుకు ఇంట్లో కూరలు వండే సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఈ జాగ్రత్తలు పాటించాలి కూరగాయలను వండే ముందు నాలుగైదుసార్లు మంచినీటితో కడగాలి. ఉప్పు ద్రావణంలో కొద్ది నిమిషాలు ఉంచడం వల్ల క్రిములు పోతాయి. తర్వాత మళ్లీ మంచినీటితో శుభ్రం చేయాలి. అవకాశముంటే కూరగాయలు, పండ్లు పైపొరను తొలగించాలి. పై పొరనుతొలగించాలనుకుంటే ముందుగా రసాయన అవశేషాలు పోగొట్టడానికి నీటితో శుభ్రంగా కడగాలి.

# పోలింగ్ కేంద్రాల మార్పును రాజకీయ నాయకులు గమనించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో సాదారణ ఎన్నికలకు సంబంధించి కొన్ని పోలింగ్ కేంద్రాల చిరునామా మార్పులు, పేరు మార్పులను రాజకీయ పార్టీల నాయకులు గమనించాలని, జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అనంతరం ప్రకటిస్తామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కమిషనర్ చాంబర్ లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల చిరునామా, పేరు మార్పులపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలోని పోలింగ్ కేంద్రాల్లో కొన్ని భవనాలు తొలగించడం, కొన్ని పేర్లు మార్చడం, మరికొన్ని మరమత్తులకు గురై ఉండడం వలన కొన్ని పోలింగ్ కేంద్రాలను చిరునామా, పేర్లు మార్చవలసిన అవసరం వచ్చిందన్నారు. తూర్పు నియోజకవర్గంలో 8 పోలింగ్ కేంద్రాలను లొకేషన్ మార్చడమైనదని, మరో 7 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్చడమైనదని, అలాగే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక స్టేషన్ లో 15 వందల ఓట్లకన్నా ఎక్కువ ఉన్న 5 పోలింగ్ కేంద్రాలకు అదనపు కేంద్రాలను (ఆక్జలరి పోలింగ్ స్టేషన్లు) ఏర్పాటు చేశామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో 2 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్చామని, 11 కేంద్రాల పేర్లు మార్చబడినవని తెలిపారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 15 వందల కన్నా అధికంగా ఓట్లు ఉన్న 9 కేంద్రాలకు అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మార్పులకి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అయిన తర్వాత ఫైనల్ పోలింగ్ కేంద్రాల లిస్టు రూపొందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్, పశ్చిమ ఈఆర్ఓ కె.రాజ్యలక్ష్మి, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ, రాజకీయ పార్టీలైన వైఎస్సార్సీపి నుండి డి.జాని బాబు, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి పాండురంగ విఠల్, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి జానీ బాష పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాలకు దరఖాస్తు ఆహ్వానం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ వ్యవసాపక అధ్యక్షులు డాక్టర్ ఇ.యస్.యస్. నారాయణ మాస్టారు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడలు, సాహిత్యం, సాంస్కృతిక, వ్యవసాయం, విద్యారంగం తదితర వివిధ అంశాలలో ప్రతిభావంతులైన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 15 లోపు దరఖాస్తులు చేసుకొనుటకు చివరిరోజు అని తెలిపారు. ఇతర వివరములకు 96523 47207 ను సంప్రదించాలన్నారు. చిరునామా : ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, డోరు నెం.1-20-164, గోకుల్ నగర్, వెంకటాపురం, తిరుమల గిరి పోస్ట్, సికింద్రాబాద్‌కు మీ వివరములను, ఫోటోలను, పత్రికా క్లిప్పింగులను పంపవలసినదిగా కోరారు.

## టెట్, టీఆర్టీ పరీక్ష షెడ్యూల్ మార్చండి




**-ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో జరుగుతోన్న టెట్, టీఆర్టీ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్‌ను మార్చాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పరీక్షల మధ్య 4 వారాల సమయం ఉండాలని, రాత పరీక్ష తర్వాత 'కీ'పై అభ్యంతరాల స్వీకరణకూ సమయం ఇవ్వాలని సూచించింది. 2018లో జరిగిన టెట్, టీఆర్టీ మధ్య తగిన సమయం ఇచ్చారని, ఇప్పుడు మాత్రం హడావిడిగా నిర్వహిస్తున్నట్లుగా ఉందని కోర్టు అభిప్రాయపడింది.

## మహిళలు వృద్ధుల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి : ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం సజావుగా జరిగింది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులలో మహిళలు, వయె వృద్దులు పిర్యాదులకు సంబంధించి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జి వి రమణ మూర్తి, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, మరియు ట్రాఫిక్ డి ఎస్ పి బి.వి. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్

అమరావతి, మేజర్ న్యూస్ : టెట్ , డీఎస్సీ పరీక్షలకు సంబంధించి ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య నాలుగు వారాలు కనీస సమయం ఉండాలని హైకోర్ట్ తీర్పునిచ్చింది. మార్చ్ 15 నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్‌ను ధర్మాసనం సస్పెండ్ చేసింది. టెట్ పరీక్ష ఫలితాలు మార్చి 14న వస్తున్నాయని , మార్చి 15 నుంచి డీఎస్సీ పరీక్షలు పెట్టడంపై హైకోర్ట్‌లో పలువురు విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఈరోజు (సోమవారం) హైకోర్టులో విచారణకు రాగా... పిటిషనర్ల తరపున న్యాయవాది జువ్వాడి శరత్ చంద్ర (%శ్రీఖుషఎవతీ జీబజఖ్ఘునఱ ౌఖతీఖ్ప్ర జఞ్ఘుఅనతీఖ%) వాదనలు వినిపించారు. కేవలం ఒక్క రోజు సమయంలో విద్యార్థులు ఎలా ప్రిపేర్ అవుతారని శరత్ చంద్ర ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎప్పుడు అటువంటి షెడ్యూల్ ఇవ్వలేదని వాదించారు. నిరుద్యోగుల హక్కులను హరిస్తున్నారని న్యాయవాదలు ఆందోళన వ్యక్తం చేశారు. పిటిషనర్ల తరపున న్యాయవాదుల వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. మార్చ్ 15 నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్‌ను సస్పెండ్ చేసింది. టెట్ ఫలితాలు, డీఎస్సీ పరీక్షలకు నాలుగు వారాలు కనీసం సమయం ఉండాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఐదేళ్ల తరువాత ఇచ్చిన షెడ్యూల్ ఎలాంటి ప్రణాళిక లేకుండా ఇవ్వడంపై హైకోర్ట్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 500 మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి లోని వైసీపీ పార్టీకి చెందిన 500 మంది కార్యకర్తలు గుంటూరు టిడిపి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరారు సోమవారం పెమ్మసాని చంద్రశేఖర్ , తెనాలి శ్రావణ్ కుమార్ మండల తుళ్లూరు కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాల్చి పూలు చల్లుతూ స్వాగతం పలికారు అమరావతి జేఏసీ నేతలు రైతులు మహిళలు ఆయనను శాలువాతో సత్కరించారు మందడం తాళాయపాలెం గ్రామానికి చెందిన కొండపాటి సతీష్ చంద్ర, బెజవాడ రమేష్ నేత్రతంలో 500 మంది వైసీపీ కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభ లో గుంటూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత ప్రజలు అమరావతి కోసం చేస్తున్న పోరాటం మరువలేదని వారి కి అండగా ఉంటామన్నారు అదేవిధంగా రాజ్యానికి భూములు ఇచ్చిన రైతులకు పాలక ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం తలపెట్టిం దని అన్నారు చంద్రబాబు నాయుడు నేర్పత్వంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని తప్పక అమరావతి రైతుల కలలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు పురోగమాభివృద్ధి చెందుతుందని తెలిపారు తెలుగుదేశం పార్టీ తాడికొండ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా చంద్రబాబు నాయుడు పాలన కొనసాగించారని నాటి పాలక ప్రభుత్వం నాటి పాలక ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగ మనం పాలు చేసిందని అన్నారు ఈ రాష్ట్ర భవిష్యత్తు తెలుగు దేశం పార్టీ పరిపాలనలోనే సాధ్యమవుతుందని అన్నారు రాష్ట్రంలో వైసిపి పాలక ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగివేసారు అని దానికి నిదర్శనం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న నాయకులేనని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలన అంతం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని అన్నారు తప్పకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగు దేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు రాష్ట్ర నేతలు పాల్గొన్నారు

## హత్యకు గురైన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమిషన్



గుంటూరు, మేజర్ న్యూస్ : కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో ఫిబ్రవరి 26 వ తేదిన హత్యకు గురైన ఎస్సీ యువకుడు నాలాది సాంబశివరావు కుటుంబ సభ్యులను సోమవారం రాత్రి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్ పరామర్శించారు. తొలుత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సంఘటన జరిగిన వివరాలను మృతుని తల్లి నాలాది విశ్రాంతం, సోదరుడు ముని కుమార్, అక్క లావణ్య లను అడిగి తెలుసుకున్నారు. కేసు పురోగతి గురించి పోలీసు అధికారుల తో మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ మాట్లా డుతూ ఎస్సీలపై దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలు జరిగేలా రాష్ట్ర ఎస్సీ కమిషన్ ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటుం దన్నారు. ఎట్టి పరిస్థితులలో కూడా నిందుతులను ఉపేక్షించేది లేదని , నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. అలాగే వీరిపై రౌడీ షీట్ తెరవాలని తెనాలి డీఎస్పీ ని ఆదేశించడం జరిగిందన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు కమిషన్ అన్ని చర్యలు తీసుకుంటుంది అన్నారు. రేపటి లోగా మృతుని కుటుంబ సభ్యులకు రూ.4,12,500/-ల ఎక్స్ గ్రేషియా చెక్కును అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. మృతుని తల్లికి పెన్షన్ , కుటుంబానికి పొలం మంజూరు చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఇప్పటికే ఆరు మాసాలకు సరిపడ నిత్యావసర సరుకులను అందజేయ డం జరిగిందన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుం దని అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, తెనాలి డిఎస్పీ ఎం.రమేష్ , కొల్లిపర తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్ ఐ రవీంద్రా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓ పి.అంకయ్య, ఏ ఎస్ డబ్ల్యు ఓ శైలజ, హెచ్ డబ్ల్యు ఓ శ్రీనివాస రావు , దళిత సంఘాల నాయకులు సురేంద్ర , సౌపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీ బహిరంగ సభని విజయవంతం చేద్దాం :- మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య న్యూరో : మంగళవారం. మధ్యాహ్నం 2 గంటలకు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా గల ప్రాంగణంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు బీసీలకోసం ప్రకటించబోతున్న ప్రత్యేక డిక్లరేషన్ భారీ బహిరంగ సభ గురించి గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం బీసీ కమిటీ సభ్యులు టీడీపీ నాయకుల తో సమావేశం నిర్వహించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఈ కార్యక్రమంలో టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ , నియోజ కవర్గం పరిశీలకులు యర్రగొండపాలెం అభ్యర్థి యరిక్సన్ బాబు గారు, దాసరి రాజా మాస్టర్, పోతినేని శ్రీనివాస్ రావు, జాగర్లముడి శ్రీనివాస్ రావు,నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీను, నియోజకవర్గం అధ్యక్షులు మాదాసు మురళి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి వెన్నుముకగా బీసీ సామాజిక వర్గంకి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు గారు ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించాబోతున్నారని 54 బీసీ సాధికారిక కమిటీ ఉండబోతున్నాయని దేశంలోనే అతిపెద్ద బిసి మహాసభ రేపు గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా గల ప్రాంతంలో జరగబోతుందని ఈ సభను విజయవంతం చేయడానికి గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి వేలాది మంది తరలి వెళ్లబోతున్నారని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల మీద కక్ష సాధింపు చర్యలు మొదలు పెట్టడాని తెలుగుదేశం పార్టీకి బీసీలను దూరం చేయాలని ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురిచేసిన ప్రయత్నించిన కానీ బీసీలంతా తెలుగుదేశం పార్టీ అంటే ఉన్నారని బీసీల కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించబోతున్నారని రేపు జరగబోతున్న జైహో బీసీ సభకు ప్రతి ఒక్క బీసీ కూడా తరలి వచ్చి విజయవంతం చేయాలనీ తెలియచేసారు

# మండల వైసీపీ అధ్యక్షునిగా ఎస్సీ మాల సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గం అత్యధికంగా ఓటర్లు కలిగి ఉన్న ప్రాంతంగా మైలవరం నియోజకవర్గం పేరు గాంచింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో దృష్ట్యా నియోజక వర్గంలో ఐదు మండలాలు కలవు వీటిల్లో బీసీలను, ఓసీలను ఎస్సీలను ,మండల పార్టీ అధ్యక్షులుగా గతంలో ఎన్నుకోవడం జరిగింది. అయితే జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు అయినటువంటి నెల్లూరు లీల శీనువాస్ తెలుగుదేశం పార్టీలో చేరారు. అందులో భాగంగా ఈ యొక్క మండల పార్టీ అధ్యక్షుడు పదవి కాళీ ఏర్పడినది. పార్టీ కి మొదటినుంచీ వెన్నుదన్నుగా ఉన్నటువంటి ఎస్సీ కులస్తులను మండల పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వటానికి పార్టీ పెద్దలందరూ సహకరించి ఎస్సీ సామాజిక వర్గం అయినటువంటి మాల సామాజిక వర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని కేటాయించాలని విన్నవించుకోవడం జరుగుతుంది. గతంలో మండల పార్టీ అధ్యక్షునిగా మాదిగ సామాజి వర్గానికి ఇవ్వడం జరిగింది. ఇప్పటికి మాల సామాజిక వర్గానికి ఇస్తానని చెప్పి కూడా ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించడం జరిగింది. ఇప్పుడు అవకాశం ఉంది కాబట్టి మాల సామాజిక వర్గానికి ఈసారి మండల పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వలని కోరడం జరుగుతుంది. గతంలో ఎన్నడు ఎస్సీ మాల సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని ఈసారి ఎస్సీ మాల సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించి జి.కొండూరు మండల వైస్సార్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎస్సీ మాల సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుకుంటున్నాము. జి కొండూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎస్సీ మాల సామాజకవర్గానికి కేటాయించినట్లయితే మండలంలో ఉన్నటువంటి అందరి నాయకులను కలుపుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ 2024 వ సంవత్సరంలో జరగబోయే ఎలక్షన్లోజి కొండూరు మండలంలో అత్యధిక మెజార్టీని తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.



## ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీస్ కవాతు



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్ :** సీపీ కాంతి రాణా రానా ఆదేశాలు మేరకు సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నందిగామ పట్టణ పరిధిలో ఏసిపి రవికిరణ్ ఆధ్వర్యంలో సాయుధ బలగాలు సోమవారం సాయంత్రం ప్రజల్లో ధైర్యాన్ని నింపే ఉద్దేశంతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కిరణ్ మాట్లాడుతూ నందిగామ సబ్ డివిజన్ పరిధిలో 8 పోలీస్ స్టేషన్లో ఉన్నాయని నందిగామ జగ్గయ్యపేట నియోజక వర్గంలో ఎన్నికల కోడ్ అమలు అయిన తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక బందోబస్తు నిఘా ఏర్పాటుతోపాటు ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కవత్ కార్యక్రమంలో సిఐ హనీఫ్, ఎస్సైలు పండు దొర ఉమా దుర్గ ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ పోలీస్ సిబ్బంది సాయుధ బలగాల అధికారులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేకుండారోడ్డుపైకి వస్తే జరిమానా తప్పదు



**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

**ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**ఎస్సై చంటిబాబు**

**నందివాడ, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలు నివారణకై నందివాడ ఎస్సై యన్.చంటిబాబు తన సిబ్బందితో కలిసి సోమవారం బుడమేరు వంతెన దగ్గర వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.ఈ క్రమంలో నెంబరు ప్లేట్లు లేకుండా, లైసెన్సు లేకుండా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా రహదారిపై ప్రయాణం చేస్తున్న వారికి జరిమానాలు విధించారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు బైకు ఇచ్చేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,రోడ్డు ప్రమాదాల గురించి పిల్లలకు వివరించాలని 18 సం.ల లోపు పిల్లలకు వాహనాలు నడిపేందుకు సహకరించరాదని ఆయన తెలియజేశారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని తెలియజేశారు.

## 8 వ తేదిన స్వామి వారి కళ్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 4 వ వార్డులోని పుట్ట వద్ద వేంచేసి ఉన్న వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకులు పుట్టశ్రీను ఆద్వర్యంలో స్వామి వారి పడగను గ్రామోత్సవం నిర్వహించారు. ఈ నెల 8 వ తేది శుక్రవారం ఆలయ 41 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం స్వామి వారి పడగను ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసి భక్తి గీతాలను ఆలపిస్తూ గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు తమ తమ శక్తి కొలది స్వామి వారికి టెంకాయలు, కర్పూర హారతులు ఇచ్చి వారుసా పోసి కానుకలను సమర్పించారు. 8 వ తేది స్వామి వారి కళ్యాణం అనంతరం భారీ అన్నసమారాధన భారతీ నాగరాజ భక్త బృందం ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** స్థానిక 41వ డివిజన్, 20వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి(కిట్టు) పనులు ప్రారంభించారు. మచిలీ పట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 41 వ డివిజన్లో 30 లక్షల రూపాయలతో సి సి రోడ్ సి సి డ్రైన్, 20వ డివిజన్లో 10 లక్షల రూపాయల తో సి సి రోడ్ ను సుమారు 40 లక్షల రూపాయల ముడా నిదులతో పలు సి సి రోడ్లకు మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి(కిట్టు) శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మడపాటి విజయ లక్ష్మి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, 41వ డివిజన్ కార్పొరేటర్ లంకా సూరిబాబు, 20వ డివిజన్ కార్పొరేటర్ తిరుమల శెట్టి వర ప్రసాద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇంచార్జ్ లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ జయహో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 5వ తేది మంగళవారం గుంటూరులో నిర్వహించనున్న జయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో నేటి మధ్యాహ్నం 3 గంటలకు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నానా లోకేష్, తెలుగుదేశం పార్టీ బిసి ఫెడరేషన్ల రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర, బిసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసంగించనున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని బిసి కులాలు అభివృద్ధి చెందేలాగా బిసి డిక్లరేషన్ తెలుగుదేశం పార్టీ ప్రకటించబోతుందని నియోజకవర్గంలోని అన్ని బిసి కులాలకు చెందిన సోదరి సోదరీమణులు జయహో బిసి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు.



## గ్యాస్ ఏజెన్సీలపై ఆర్డీవోకు బీజేపీ నాయకుల ఫిర్యాదు

**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో నియోజకవర్గంలోని గ్యాస్ ఏజెన్సీ లపై ఆర్డిఓ రవీంద్రరావుకి బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గం ఇన్చార్జి తొర్లికొండ సీతారామయ్య, జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ మాట్లాడుతూ వికసిద్భారత్ కార్యక్రమంలో భాగంగా ఉజ్వల పథకంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్లను ప్రజలకు పంచకుండా ప్రజలకు తాత్కాలిక కొరత సృష్టిస్తూ తమ దగ్గర ఉన్నటువంటి ప్రైవేట్ కనెక్షన్లను ఎక్కువ ధరకు అమ్ముకుంటూ గ్యాస్ కంపెనీలు చేస్తున్న మాయాజాలాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ఆర్డిఓ కి ఫిర్యాదు చేశారు. ఉచిత ఉద్యోగాల కనెక్షన్లు 300 కనెక్షన్ దాకా పెండింగ్ ఉండిపోయినయ్ అని చెప్పేసి కంపెనీ వాళ్ళు చెప్పడం ఆశ్చర్యంగా ఉందని బిజెపి నాయకులు తెలిపారు. ఐఓసీ అధికారుల హస్తం ఇందులో ఉన్నట్లుగా తాము భావిస్తున్నామని లేని పక్షంలో ఐఓసీ విజిలెన్స్ గానీ మిగతా డిపార్ట్మెంట్లు ఎందుకని దీని మీద స్పందించట్లేదని బిజెపి నాయకులు ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఒక సదుద్దేశంతో ఆడవారికి సహాయం చేయాలని లక్ష్యంతో చేస్తున్న ఈ సంక్షేమ పథకాన్ని అమలు చేయడంలో స్థానికంగా సహకారం కొరబడుతుందని వారు తెలిపారు. సదరు ఏజెన్సీ లపై చర్యలు తీసుకొని పేద ప్రజలకు వారి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి పరామర్శ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** చంద్రగూడెం గ్రామంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు శీలం బ్రహ్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలుసుకుని వారి ఇంటికి వెళ్ళి రాష్ట కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాతా పోతురాజు, గ్రామం పార్టీ అధ్యక్షుడు బండి నాగరాజు, దామెర శ్రీనివాస్ రావు, మాజీ ఎంపిటీసీ సంగు సత్యనారాయణ,కొండూరు నవీన్, పరసా రాంబాబు,మాదినేని రామారావు,కలింగి రవి జి కొండూరు మండల పార్టీ అధ్యక్షులు పజ్జూరు రవి (వెంకయ్య ), తదితరులు పాల్గొన్నారు.

## ఉమన్న రావాలి -సెంట్రల్ గెలవాలి అంటూ పాదయాత్ర



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 60వ డివిజన్, వాంబె కాలని జి – బ్లాక్ నుండి సోమవారం ఉమన్న రావాలి –సెంట్రల్ గెలవాలి అంటూ పాదయాత్రగా, ప్రతి ఇంటికి తిరుగుతూ కరప త్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా సిద్దార్థ మాట్లాడుతూ ఈరోజు మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము ఇంటి–ఇంటికి వెళ్తుంటే మహిళలు తమ బాధలు చెప్పుకుంటున్నా రని, ప్రజలు అష్ట,కష్టాలు పడుతుంటే వైసీపీ వారు వికృత చేష్టలు చేస్తున్నారని,తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటుందని,రేపు రాబోయే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం సూపర్ సిక్స్ ద్వారా ప్రజలకు ఎన్నో ప్రయోజనకరమైన పథకాలను తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచి ధనశేకర్, బుగాత శ్రీరాములు,ఎం మల్లేశ్వరరావు,కోలా దుర్గారావు,బెవర సూర్య, జనసేన నాయకులు సోమనాథం, శ్రీనివాస్,గోపి, బెనర్జీ, సబ్బులక్ష్మీ, బెబమ్మ, సావిత్రి, లక్ష్మీ, రాము తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగన్ సంక్షేమ పాలనకు మెచ్చే వైసీపీలోకి చేరికలు

**గుడివాడ, మేజర్ న్యూస్:** జగన్ సంక్షేమ పాలనకు మెచ్చే వైసీపీలోకి భారీగా వలసలు వస్తున్నారని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. సీనియర్ టిడిపి నాయకుడు మహమ్మద్ ఖాసిం(అబూ) నాయకత్వంలో, పలువురు మాజీ కౌన్సిలర్లు, టిడిపి మైనార్టీ నేతలు 500మంది వరకు ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం వైసీపీ కండువాలు కప్పుకున్నారు. వీరికి ఎమ్మెల్యే నాని కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలకు, మైనార్టీలకు పెద్ద పీట వేసే ప్రభుత్వం వైసీపీనే అన్నారు. పేదల ఇళ్ల స్థలాల కోసం ఒక్క ఎకరా సేకరించని చంద్రబాబుతో నాకు పోలికేంటని, పవన్ చూస్తే జాలేస్తుందన్నారు. వెన్ను పోటుకు బ్రాండ్ అంబాసిడర్ అయిన నాదేండ్ల, చంద్రబాబును వెంటేసుకుని తిరుగుతున్నాడని ఎమ్మెల్యే చెప్పారు. కోట్లాది మంది పేద వర్గాలకు కుల, మతాలకతీతంగా మేలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. సంక్షేమ రాజ్యంగా ఖ్యాతికెక్కిన వైసీపీలోకి ముందుముందు భారీ చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే జోస్యం చెప్పారు. గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఇక కొత్తగ వచ్చిన ఎన్నారై నాయకులకు చేసేదేం ఉంటుందన్నారు.

## ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ.. 31 వరకు కాల పరిమితి



**జగ్గయ్యపేట టౌన్, మార్చి 4, మేజర్ న్యూస్:** పట్టణంలో మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను కట్టవలసిన వారికి వడ్డీ రాయితీ కల్పిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈ అవకాశం మార్చి 31 వ తేదీ వరకు ఉంటుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాఘవేంద్ర కోరారు.

## గ్రామాలలో పోలీసుల కవాతు



**జగ్గయ్యపేట, మార్చి 4, మేజర్ న్యూస్:** వేదాద్రి బండిపాలెంరం గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. విజయవాడ సీపీ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు, రూరల్ డీఎస్పీ కే శ్రీనివాసరావు, నందిగామ ఏసీపీ డాక్టర్ రవి కిరణ్ సారథ్యంలో, జగ్గయ్యపేట ఇన్ ఛార్జ్ సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జగ్గయ్యపేట మండలం వేదాద్రి బండిపాలెంరం గ్రామంలో సమస్యాత్మక ప్రాంతాల్లో సాయుధ బలగాలు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సతీష్, రాంబాబు, అభిమన్యు పోలీసు సిబ్బందితో ఎన్నికలలో స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకునేందుకు ప్రజలలో ధైర్యాన్ని నింపే ఉద్దేశ్యంతో ప్రధాన వీధులలో కవాతు నిర్వహించారు.

## బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణానదీ నడుమ వెలసిన బాలశివ శంకర భగవాన్‌కు శోభాకృత నామ సంవత్సరం ఉత్తరాయనం, శిశిర ఋతువు, మాఘమాసం, బహుళపక్షం, నవమి తిథిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వామి వారికి నవవిధ అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ముందుగా స్వామి వారిని కృష్ణానదీజలాలతో అభిషేకించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు గోత్రనామాలతో పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి కుమారస్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి వారి పుట్టలో పాలు పోసి పూలు, పండ్లతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు.

# కృష్ణా జిల్లా తెలుగు మహిళల అధ్వర్యంలో మహిళ గళం సదస్సు

### జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన మహిళలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** జగన్ మాట్లాడితే సిద్ధం అంటున్నాడు, కొంగు బిగించి ఆయనతో పోరాటానికి మేము సిద్ధమేనని, గుడివాడ నడిబొడ్డున ఉండి చెబుతున్నాం, వంద మంది కొడాలి నానిలు వచ్చినా తరిమి కొట్టడానికి సైతం తాము సిద్ధమేనని తెలుగు మహిళలు గర్జించారు. గుడివాడలో కృష్ణా జిల్లా తెలుగు మహిళల అధ్వర్యంలో మహిళ గళం సదస్సును సోమవారం సాయంత్రం నిర్వహించారు. తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ లత మాట్లాడుతూ వైసిపి దుర్మార్గులు, అధికార మదంతో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. జగన్ రెడ్డి ప్రచారానికి తప్ప, దిశ చట్టం వల్ల మహిళలకు కలిగిన ప్రయోజనం శూన్యమని ఎద్దేవా చేశారు. గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము మాట్లాడుతూ అరాచక ప్రభుత్వంపై తెగువతో పోరాడుతున్న మహిళమ్మ తల్లులకు చేతులెత్తి మొక్కుతున్నానన్నారు. పెద్ద ఎత్తున మహిళలు నిర్వహించిన సభ చూస్తుంటే మాలో స్ఫూర్తి పెరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గుడివాడలోనే కాదు, జిల్లా వ్యాప్తంగా మహిళలు నడుంబిగించి టిడిపి అభ్యర్థులకు మద్దతుగా నిలిచి, గెలిపించాలని కోరారు. గుడివాడలో కొడాలి నానిని ఓడించి, ప్రజలకు మంచి పాలన అందిస్తామన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, పామర్రు టిడిపి అభ్యర్థి వర్ల కుమార్ రాజా, టిడిపి అంగన్వాడి ద్వాక్రా విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, తెలుగు మహిళా జిల్లా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, తెలుగు మహిళ నాయకులు పొదిలి లలిత, మైనేని ఇందిరా, మూల్పూరి కళ్యాణి, షేక్ ఆషా, చక్రాల ఉష, పి. అనంతలక్ష్మి, సాయన పుష్పవతి, తూము పద్మజ, యార్లగడ్డ సుధారాణి, కొల్లి రమ్య, వేమూరి సుజాత, కాటూరి గంగాభవాని, పొట్లూరి రమాదేవి, మరీదు నాగలక్ష్మి, తెల్లాకుల నాగలక్ష్మి, ఆసిలేటి నిర్మల, బొర్రా శాంతి, యలమంచిలి సుష్మ, మాదాల సునీత, మల్లికా బేగం, నిమ్మగడ్డ శశికళ, బంటురోజా, దివ్య చౌదరి,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, గుడివాడ రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, కృష్ణా జిల్లా పరిధిలోని తెలుగు మహిళ నాయకులు, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## నారాయణ ఈ - టెక్నో స్కూల్‌లో ఫేర్వెల్ డే వేడుకలు



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ప్రిన్సిపాల్ కుమారస్వామి వారి ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే వేడుకలు



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఆట పాటలతో ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థినీ విధ్యార్థులు పాఠశాల తో తమకు గల అనుబంధాన్ని అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ఎంతో ఆత్మ విశ్వాసం తో బాగా రాయాలని సూచించారు.విద్యార్థులు తమ జీవితాలను ఎంత అందంగా మలచుకోవాలో వివరించారు.10 వ తరగతి అనంతరం విధ్యార్థినీ విధ్యార్థులు ఏర్పరుచుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ వెస్ట్ జోన్ ఏబీఎన్ హరీష్ , కృష్ణ ఈస్ట్ జోన్ ఏజీఎం అనీల్,ఆర్ ఐ.పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి విధ్యార్థినీ విధ్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల విజయోత్సవ ర్యాలీ



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచిన సందర్భంగా నందిగామ మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా 16 రోజులు పాటు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేసి ప్రభుత్వంపై పోరాటం చేసి వేతనాలు సాధించుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులంతా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సయ్యద్ ఖాసిం, వేల్పుల ఏసోబు ,లాజర్ , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సలికేటి నరేష్, దాచవరపు సైదా, పుట్టా మాణిక్యం,నాగరాజు,సంతీష్ , కార్మికులు పాల్గొన్నారు.



## అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజాబాబు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజల నుండి అందే స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజల విజ్ఞప్తులను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించడంతో పాటు మండలాల్లో తహసిల్దారులతో, రెవెన్యూ డివిజనల్ అధికారులతో కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వారి సమస్యలను నిర్ణీత గడువులోగా సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం 135 అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని మచిలీపట్నం చిలకలపూడి ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయం మైనార్టీ బాలురకు సంబంధించి రూపొందించిన కరపత్రాన్ని, గోడపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఏపీఆర్ఐఎ సొసైటీ గుంటూరు వారి ఆధ్వర్యంలో మైనారిటీల కోసం మచిలీపట్నం గురుకుల విద్యాలయంలో 2024–25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని ఇందులో 85% సీట్లు ముస్లిం మైనార్టీలకు బీసీసీలకు, 15% సీట్లు ఎస్సీ ఎస్టీలకు కేటాయించబడినవన్నారు. అందరికీ ఇంగ్లీష్ మీడియం లో విద్య, భోజన వసతి సదుపాయాలు పూర్తిగా ఉచితమని ప్రభుత్వ పథకాలను ఆ పాఠశాలలోని విద్యార్థులకు వర్తిస్తాయన్నారు. 5, 6, 7, 8 తరగతిలో చేరదలచిన ముస్లిం మైనార్టీ విద్యార్థులు, బీసీ-సీ విద్యార్థులు నేరుగా చేరవచ్చన్నారు. వారికి ఎటువంటి ప్రవేశ పరీక్షలేదన్నారు. ఇతరులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో జరుగుతుందన్నారు. ఆన్లైన్లో పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకొనుటకు గడువు ఉందన్నారు. జిల్లాలోని ముస్లిం, బిసి మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, డి.ఎస్.ఓ పార్వతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డీఈవో తాహెరా సుల్తానా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షంసున్నీసా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ వెంకటరమణ, డిపిఓ నాగేష్ నాయక్, డిఎంహెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, మున్సిపల్ కమిషనర్ భాగ్యరాజు బాపిరాజు, పౌరసరఫరాల సంస్థ డిఎం సతీష్ జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ జిల్లా దేవాదాయ అధికారి శాంతి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, సూక్ష్మ సేద్య అధికారి విజయలక్ష్మి,విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సాగునీటి కాలువలు డ్రైన్‌ల నిర్వహణ పనులు

# సాగునీటి విడుదలకు ముందుగానే చేపట్టాలి





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రైతులకు మేలు కలిగేలా జిల్లాలో సాగునీటి కాలువలు, డ్రైన్‌ల నిర్వహణ పనులు సాగునీటి విడుదలకు ముందుగానే చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కమిటీ చైర్మన్ జన్ను రాఘవరావు అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాల్లో జరిగింది. జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలు కమిటీ చైర్మన్ ,సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. ముఖ్యంగా జిల్లాలో సాగునీటి కాలువలు, డ్రేయిన్ల నిర్వహణ పూడిక తీత పనులు సాగునీటి కాలువలకు నీటి విడుదలకు ముందుగానే చేపట్టడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని సభ్యులు కోరారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు వచ్చే నెలలో రైతులకు పంపిణీ చేయాలని కోరారు. ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు అందలేదని పలు గ్రామాల్లో రైతులు చెబుతున్నారని, ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో అందించాలని కమిటీ సభ్యులు సమావేశం లో చైర్మన్ సభ్యులు కోరారు. సైక్లోన్ వల్ల రంగు మారిన, తడిసిన ధాన్యం రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్నారని, కాని డబ్బులు సకాలంలో పడడం లేదని, ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీ ఆగిపోయిందని, సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మైనర్, మీడియం డ్రైన్లలో పూడికతీత పనులు నరేగా ద్వారా చేపట్టుటకు జిల్లాలో 106 గ్రామాల్లో పనులు గుర్తించడం జరిగిందని, ఈ పనులు రు.9.73 కోట్లతో చేపట్టుటకు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని, తద్వారా నరేగా క్రింద పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మిగతా గ్రామాల్లో కూడా పనులు గుర్తించి చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి రైతులకు డబ్బులు చెల్లించుటకు ఉన్నతాధికారులతో మాట్లాడి వారం రోజుల్లో రైతులకు డబ్బులు అందే అవకాశం ఉందన్నారు.

తడిసి రంగు మారిన ధాన్యం కొనుగోలుకు గైడ్లైన్స్ వచ్చాయని, వాటి ప్రకారం రైతులకు డబ్బులు సకాలంలో అందించుటకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఆక్వా రైతుల కరెంటు సబ్సిడీ సంబంధించి 149 పాత కనెక్షన్లకు, 250 కొత్త కనెక్షన్లకు పెండింగ్ ఉందని, సబ్సిడీ చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పాడి రైతులకు పశు నష్టం చెల్లింపులు పెండింగ్ రైతులకు కొంతమేర చెల్లించడం జరిగిందని, మిగతా మొత్తం చెల్లింపునకు కృషి చేస్తామన్నారు. నీటి తీరువ వసూళ్లకు సంబంధించి రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పట్టపు శ్రీనివాసరావు శ్రీకాకుళం నాగేశ్వరరావు తదితరులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, సివిల్ సప్లయిస్ డి ఎం తోట సతీష్, డి సి ఓ ఫణి కుమార్, మార్కెటింగ్ ఎడి ఎల్ నిత్యానందం, జిల్లా ఉద్యానాధికారి జే. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు నాణ్యతతో పరిష్కారం చూపాలి



**జిల్లాస్థాయి స్పందనలో 108 అర్జీలు నమోదు**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 3, మేజర్ న్యూస్ :** స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావులు అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరిస్తున్న అర్జీలను అలసత్వం లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు ఏ స్థాయిలోను రీఓపెన్ కాకుండా ఉండాలన్నారు. స్థానికంగా ప్రాథమిక స్థాయిలోనే అర్జీలకు పరిష్కారం చూపినట్లైతే జిల్లా స్థాయి స్పందనకు అర్జీదారులు వచ్చే అవకాశం ఉండదన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వినతులను సమర్పించుకుంటారన్నారు. వారు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందనతో పాటు ఆన్లైన్ ద్వారా జగనన్నకు చెబుదాం పోర్టల్లో నమోదు అవుతున్న అర్జీలను కూడా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అర్జీదారుల వినతులను సంబంధిత శాఖలకు చెందిన అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. నేటి స్పందనలో 108 అర్జీలు నమోదు కాగా వీటిలో రెవిన్యూ - 51, పోలీస్ -15, యంఏయుడి - 5, సర్వే అండ్ సెటిల్మెంట్ - 3, మార్కెటింగ్ - 4, కోపరేటివ్ - 1, డీఆర్డీఏ - 4, స్టాంప్స్ అండ్ రెజిస్ట్రేషన్స్ - 3, ఉపాధి కల్పన -1, ఆరోగ్య శాఖ - 2, అటవీ శాఖ - 3, విద్య - 4, విభిన్న ప్రతిభావంతులు - 2, ఆర్ అండ్ బి - 1, డ్వామా - 2, దేవాదాయ శాఖ - 1, పౌర సరఫరాలు - 3, బ్యాంకు రిలేటెడ్ - 3 ఉన్నాయన్నారు. స్పందన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, హౌసింగ్ పీడీ రజిని కుమారి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

### సీపీ కార్యాలయం స్పందనలో 101 ఫిర్యాదులు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డి.సి.పి. రూరల్ కంచి శ్రీనివాస రావు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.



అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 20 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 26 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు, చిట్ వివాదాలకు సంబందించి 02 ఫిర్యాదులు, ఇంటి అద్దెకు సంబంధించినవి 01 ఫిర్యాదు, సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించినవి 03 ఫిర్యాదులు, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 23 ఫిర్యాదులు, మొత్తం 101 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.



### ప్రతి సమస్యకు పరిష్కారం అందించేందుకే స్పందన

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా నిలిచే స్పందన కార్యక్రమం సోమవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూము లో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారుల సమక్షంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ, తిరిగి తలెత్తకూడదని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం విజయవాడ నగర పాలక సంస్థలో జరిగిన కార్యక్రమంలో 12 ఫిర్యాదులు స్వీకరించారు. అందులో ఇంజనీరింగ్ 4, ఎస్టేట్ 4, టౌన్ ప్లానింగ్ 1, హార్టికల్చర్-1, ప్రజా ఆరోగ్య శాఖ -1 యుసిడి 1 మొత్తం 12 ఫిర్యాదులు. స్పందన కార్యక్రమం లో చీఫ్ ఇంజనీర్ యం ప్రభాకర రావు, అడిషనల్ కమిషనర్(ప్రాజెక్ట్స్) కే సత్యవతి, అడిషనల్ కమిషనర్(జనరల్) ఎ. మహేష్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అఫ్ హెల్త్ డా. పి రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) సృజన, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహ మూర్తి, ఎడిహెచ్ రత్నకొండ రామ్మోహన్, బియోలజిస్ట్ సూర్య నాయక్, ఆర్ యఫ్ ఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలి



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 3, మేజర్ న్యూస్ :** నాణ్యత ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించి నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంతో పాటు నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేయడంవలన ఎదురయ్యే మోసాలను నివారించేందుకు సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు కృషి చేయాలని డీపీఆర్సీ ప్రిన్సిపాల్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతిబసు తెలిపారు. నగరంలోని బందర్ రోడ్డులో గల డిస్ట్రిక్ట్ పంచాయితీ రిసోర్సు సెంటర్ (డిపిఆర్సి) మీటింగ్ హాల్లో సోమవారం నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అంశంపై జిల్లాకు చెందిన సర్పంచ్ లు, పంచాయితీ కార్యదర్శులకు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని జడ్పీసీఈవో వి. జ్యోతిబసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను నిర్ధారించే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఐస్ఐ, హాల్ మార్క్ గల వాటిని కొనుగోలు చేసేల ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ పంచాయితీకి సంబంధించి ఎలక్ట్రికల్ వస్తువులు, నిర్మాణాలకు సంబంధించి ఐరన్, సిమెంట్ తదితర వస్తువులను ఐస్ఐ మార్క్ కలిగిన వాటిని మాత్రమే పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. వంటగదులలో ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు, ప్రెషర్ కుక్కర్, ప్యాకేజిడ్ డ్రింకింగ్ వాటర్, బంగారం మొదలైన వస్తువుల నాణ్యత ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లయితే నాసిరకపు వస్తువులు కొనుగోలు చేసి మోసపోకుండా నివారించగలుగు తామన్నారు. నాసిరకపు వస్తువులు కొనుగోలు చేయటంవల్ల డబ్బు, సమయం వంటివి వృధా కావడంతో పాటు కొన్ని సందర్భాల్లో ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో సర్పంచ్ లు, పంచాయితీ కార్యదర్శులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. గ్రామాలలో నాణ్యత ప్రమాణాలు (ఇండియన్ స్టాండర్డ్స్) వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని జ్యోతిబసు కోరారు. వర్క్ షాప్ లో ఏపీఎస్ఐఆర్డీ జాయింట్ డైరెక్టర్ వరప్రసాద్, ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్ సాయి కుమార్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన దిశా ఏసీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సాధారణ బదిలీల నేపథ్యంలో గుంటూరు సి.సి.ఎస్‌లో డి.ఎస్.పి.గా పనిచేస్తున్న ప్రకాష్ బాబు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ దిశా ఏ.సి.పి. గా బదిలీ అయినారు. ఈ నేపథ్యంలో సోమవారం దిశా ఏ.సి.పి. కార్యాలయంలో ప్రకాష్ బాబు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ దిశా ఏ.సి.పి. గా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటాని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందించారు.

# పటిష్ట సమన్వయానికి కమాండ్, కంట్రోల్ కేంద్రం ఏర్పాటు






**ఫిర్యాదుల పరిష్కారంతో పాటు నివేదికల నిర్వహణ కూడా కీలకం**

**పూర్తి అవగాహనతో బృంద స్ఫూర్తితో ఎన్నికల విజయవంతానికి కృషిచేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేస్తున్నామని.. ఇందులో భాగంగా పటిష్ట సమన్వయానికి జిల్లాస్థాయి సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని (ఐసీసీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సోమవారం కలెక్టర్ ఎస్.డిల్లీ రావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ నిర్వహణ వ్యవస్థ (ఈఎస్ఎంఎస్), ఫిర్యాదుల పరిష్కారం, నివేదికల నిర్వహణ, సోషల్ మీడియా సెల్ విధివిధానాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితరాలపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా నోడల్ అధికారులు, ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ స్క్వాడ్స్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ, స్వీప్ కార్యక్రమాలు తదితరాల మధ్య పటిష్ట సమన్వయ సాధనకు కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం కీలకంగా వ్యవహరించనుందని వివరించారు. ఈ కేంద్రం విజయవంతంగా పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సీ విజిల్, నేషనల్ గ్రీవెన్సెస్ రిడ్రెసల్ సిస్టమ్ (ఎన్‌జీఆర్ఎస్) తదితర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించడం ఎంత ముఖ్యమో సరైన విధంగా నివేదికల్లో పొందుపరిచి సమర్పించడం కూడా అంతే ప్రధానమన్నారు. వివిధ విభాగాల కార్యకలాపాలు, నివేదికల సమర్పణలో వేగంతో పాటు కచ్చితత్వం కూడా కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన యాప్, పోర్టల్ ఆధారిత ఐసీటీ వేదికలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమలను సద్వినియోగం చేసుకొని విధులపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకొని బృంద స్ఫూర్తితో, నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించడం, చైతన్యవంతులను చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు ఇందుకు సోషల్ మీడియా వేదికలను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంసీఎంసీ, సోషల్ మీడియా సెల్ ద్వారా పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్‌పైనా పటిష్ట పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి సీహెచ్ శైలజ, అడిషనల్ డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు, డిప్యూటీ కమిషనర్ (ఐటీ) సవీష్ వర్మ, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం



**నందిగామ, మార్చి 4, మేజర్ న్యూస్:** పట్టణంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ చిన్ని సహకారంతో, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తెదేపా జనసేన నేతలతో కలసి తెలుగుదేశం జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య 20 మందికి తోపుడు బండ్లు, 40 మందికి ఇస్త్రీ పెట్టెలు,56 మందికి సెలూన్ కిట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తమకాళ్ల మీద తాము నిలబడుతూ ఉపాధి పొందుతున్న బడుగుజీవులకు తోడ్పాటు



అందించాలనే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అన్నారు.నందిగామ నియోజకవర్గంలో ఇప్పటికే పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎందరో చిరు, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు, టిఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. నియోజకవర్గంలోని పేదల కష్ట సుఖాల్లో తెలుగు దేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 65 మంది వ్యక్తులుకు జైలు, జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ క్రాంతి రాణా టాటా వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం తేదిన 3 వ,, 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 65 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఏడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో, ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ ల యందు ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి కె.సురేష్ బాబు విజయ్ కుమార్ రెడ్డి ఈ క్రింది తెలిపిన విధంగా జైలు, జరిమానా విధించారు. ఒక వ్యక్తికి 05 రోజులు జైలు, రూ.10,000ల జరిమానా, ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 04 రోజులు జైలు, రూ.10,000ల జరిమానా, ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి 03 రోజులు జైలు, రూ.10,000ల జరిమానా, ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి 02 రోజులు జైలు, రూ.10,000ల జరిమానా, 24 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి 1 రోజు జైలు, రూ.10,000ల చొప్పున జరిమానా, మిగిలిన 26 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10,000ల జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా తెలియజేశారు.

## వీటీపీఎఫ్ నూతన అధ్యక్షులుగా బ్రదర్ డానియల్ పోలిమెట్ల



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియన్ క్రిష్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో విజయవాడ టీమ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. స్థానిక గాంధీ నగర్ లో నిర్వహించిన కమిటీ సమావేశములో నూతన అధ్యక్షులను నియమించారు. విటిపిఎఫ్ నూతన అధ్యక్షులుగా బ్రదర్ డానియల్ పోలిమెట్ల'ను నియమించారు. ఈ కార్యక్రమానికి వాసు, కాలేబు అద్యక్షత వహించగా వాక్య పరిచర్య రెవరెండ్ సిహెచ్ దైవ ప్రకాష్, వ్యవస్థాపక అధ్యక్షులు క్లాప్ అండ్ విటిపిఎఫ్, ఎఐసిఎఫ్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ కె.జయసింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిఎఫ్ జాతీయ అధ్యక్షుడిని విటిపిఎఫ్ వారు ఘన సన్మానం చేశారు. ఈ సమావేశము విజయవాడ పాస్టర్స్ , క్లాప్ అండ్ విటిపిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు. డానియల్ పోలిమెట్ల మాట్లాడుతూ కమిటీకి ఎల్లవేళల అందుబాటులో ఉంటూ కమిటీకి అవసరమైన స హాయ సహకారంఅందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజనాల జేమ్స్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద

# మూడో రోజు కొనసాగించిన మజ్జిగ పంపిణీ





**నందివాడ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రుద్రపాక కాలేజి లో మొదటి, రెండో సంవత్సర ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ప్రతిరోజు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రస్తుత వాతావరణ రిత్యా గుడివాడ నియోజకవర్గంలో వేలాది మంది విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. రాము సేవా నిరతికి నిదర్శనమని విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తపరిచారు.